మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 276 విశాఖపట్నం, 24 ఆగస్టు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం సమీక్ష.. కీలక ఆదేశాలు



**తాడేపల్లి:** స్పందన కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. విద్య, వైద్యంలో నాడు-నేడు పనుల ప్రగతిపై సమీక్షించారు. అదే విధంగా స్పందన కార్యక్రమంలో వస్తున్న ఫిర్యాదులు పరిష్కారం.. పురోగతి పైనా ఆయన చర్చించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్.

ఉపాధిహామీ పనుల సగటు వేతనం రూ.240 ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. పూర్తికాని ఆర్బీకేలు, సచివాలయాలు, హెల్త్‌క్లినిక్స్‌ను అక్టోబరు నెలాఖరుకు పూర్తి చేయాలి. ,966 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలు డిసెంబరు నాటికి పూర్తిచేయాలి. ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల నిర్వహణపై సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలి. ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక ఫోన్ నంబర్లతో బోర్డులను ఏర్పాటు చేయాలి. అక్టోబరు 2నాటికి వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు మరియు భూ రక్షసర్వే పూర్తికావాలి. సంబంధిత వ్యక్తుల చేతిలో జగనన్న భూ రక్ష హక్కు పత్రాలు ఇవ్వాలి. అక్టోబరు తర్వాత ప్రతినెలలోనూ వేయి గ్రామాల్లో సర్వే పూర్తిచేసి పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలి.

గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతీ రోజూ మధ్యాహ్నం 3 గటలనుంచి సాయంత్రం 5 గంటలవరకూ స్పందన కార్యక్రమంగా కచ్చితంగా జరగాలి. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, మండల స్థాయిల్లో కచ్చితంగా స్పందన జరగాలి. సంబంధిత అధికారులు కచ్చితంగా స్పందనలో పాల్గొనాలి. ప్రతి బుధవారం స్పందన వినతులపై కలెక్టర్లు సమీక్ష చేయాలి. ప్రతి గురువారం చీఫ్‌సెక్రటరీ జిల్లాకలెక్టర్లతో స్పందనపై సమీక్షచేయాలి. అదే సమయంలో ఎస్‌డీజీ లక్ష్యాలపైనా రివ్యూ చేయాలి.

గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో నేరుగా ప్రజల వద్దకు ఎమ్మెల్యే, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వెళ్తున్నారు.

ప్రజలనుంచి వచ్చిన వినతుల ఆధారంగా అందులో ప్రాధాన్యతా పనులుగా గుర్తించి వాటిపైన ఒక విజ్ఞప్తిని సంబంధిత ఎమ్మెల్యే పంపిస్తున్నారు.

ఈ ప్రాధాన్యతా పనులను పూర్తిచేయడానికి ఒక్కో సచివాలయానికి రూ.20లక్షల రూపాయలను కేటాయించాం. ఈ పనులు చేపట్టేలా, యద్ధ ప్రాతిపదికన వాటిని పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది. వేగంగా పనులు చేపట్టడమే కాదు, వాటిని అంతే వేగంతో పూర్తిచేయాలి. దాదాపు 15వేల సచివాలయాలకు ప్రాధాన్యతా పనులకోసం రూ.3వేల కోట్లు ఖర్చు చేయబోతున్నాం. వృద్ధిరేటులో ఏపీ టాప్‌గా నిలవడం సంతోషకరం.

(మిగతా 2లో)

## సెప్టెంబర్ నెలలో శ్రీకాకుళంలో టిడ్కో గృహ ప్రవేశాలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సెప్టెంబర్ నెలలో శ్రీకాకుళం కార్పొరేషన్ లో టిడ్కో గృహ ప్రవేశాలుచేస్తున్నట్లు ఏ.పి.టిడ్కో ఛైర్మన్ .జమ్మాన ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. పర్యటనలో భాగముగా శ్రీకాకుళం విజయనగరం జిల్లాలో ఉన్నటువంటి టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారుల తో కలిసి పర్యటించి పరిశీలించారు.ముందుగా పశుసంవర్ధన శాఖ మాత్యులుసిడిరి అప్పలరాజు ని మర్యాద పూర్వకంగా కలిసారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పలాస పురపాలకసంఘం లో గృహాలను జనవరి 23 నాటికీ అందిస్తామని తెలియజేయడమైనది . తదుపరి శ్రీకాకుళం కార్పొరేషన్ లో రాష్ట్ర. రెవిన్యూ శాఖా మాత్యులు ధర్మాన ప్రసాదరావు వారితో మార్లాడుతూ శ్రీకాకుళం కార్పొరేషన్ లో సెప్టెంబర్ నెలలో గృహాలు అందించే విధంగా సిద్ధం చేసేమని తెలపడమైనదన్నారు.

తదుపరి నిర్మాణము లో ఉన్నటువంటి టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ యొక్క సత్వర పూర్తిపై సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితోనూ మరియు ఇంజనీరింగ్ సిబ్బందితోను విపులముగా చర్చించడం జరిగిందన్నారు.తదుపరి ఇచ్ఛాపురం లో 192, పలాస కాశీబుగ్గ లో 912, శ్రీకాకుళంలో 1904, ఆమదాలవలస లో 528 రాజాంలో 336 మొత్తము మీద 3872 వై.యెస్.ఆర్ జగన్నన్న నగర్ జంగ్రీ గృహాసముదాయాలను టిడ్కో ఇంజనీర్లుతో కలసి పరిశీలించడం జరిగింది, తదుపరి మొత్తంగృహాలలో 1904 గృహాలను పూర్తి స్థాయి సదుపాయాలతో సెప్టెంబర్ - 2022 నాటికి మిగిలిన 1968 గృహాలు డిసెంబర్ - 2022 లబ్ధిదారులకు అందించేవిధముగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగిందన్నారు.అదే విధముగా రాష్ట్రములో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మాణం చేపట్టినటు వంటి అన్ని పురపాలక సంఘాలలో పర్యావరణం పరిరక్షించే విధముగా అవలంభించే విధముగా బయో ఫెన్సింగ్ ను ఏర్పాటు చేస్తూ వన్ మిలియన్ మొక్కలు నాటి లబ్ధిదారులకు అందించే విధముగా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు .కార్యక్రం లో శ్రీకాకుళం కార్పొరేషన్ వారు సమకూర్చిన 4000 మొక్కలను లాంఛనంగా టిడ్కో లేఔట్ లో నాటడం జనదన్నారు. నిర్మాణం లో ఉన్నటువంటి పై పట్టణాలలో గల గృహసముదాయాలను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ త్వరితగతిన నిర్మాణం పూర్తిస్థాయిలో ఇళ్లను లబ్ధిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు అందించారన్నారు. ఇండ్లతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రనరీ ఎలెక్ట్రిఫికేషన్ మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనదన్నారు.టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ టిడ్కో సి.ల్.టి.సి అందరూ సమనవ్వయము చేసుకొంటూ లబ్ధిదారులకు ఋణమంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనదన్నారు..పైన తెలిపిన ఈ కార్యక్రమములో టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి , డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామ మూర్తి సంభందిత యూ.ల్.బి.ల కమీషనర్ యూ ఛైర్పర్సన్ లు సి.ఎల్.టి.సిలు, అసిస్టెంట్ ఇంజనీర్స్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముడసర్లోవ స్థల పరిరక్షణకు శ్రీకారం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ముడసర్లోవ స్థల పరిరక్షణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలసి ముడసర్లోవ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించుటకు సిద్ధం చేసిన ప్రాజెక్టు నివేదికను పరిశీలించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ముడసర్లోవ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు సుమారు తొమ్మిది కోట్ల రూపాయలతో 7 కిలోమీటర్లు రక్షణ గోడ నిర్మించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని త్వరలోనే శంకుస్థాపన కూడా చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంతాన్ని సుమారు రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటర్నేషనల్ పార్కుగా అభివృద్ధి చేయుటకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ పార్కులో బయో డైవర్సిటీ పార్కు, మియావాకి పార్కు, హెర్బల్ పార్కు, బటర్ఫ్లై పార్క్, బొటానికల్ పార్క్, బర్డ్స్ పార్కు మొదలైనవి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ముడసర్లోవ మొత్తం ఆయకట్టు 836.38 ఎకరాలని దీనిలో బి ఆర్ టి ఎస్ రహదారికి 97 ఎకరాలు, గోల్ఫ్ క్లబ్ కు 112 ఎకరాలు, అటవీ శాఖ, పోర్టు ట్రస్ట్ కు, 120 ఎకరాలు, రైల్వే కు 52 ఎకరాలు, విద్యుత్తు, ఎస్సీ ఎస్టీ కాలనీలకు 120 ఎకరాలు పోను మిగిలిన 286 ఎకరాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విశాఖ నగరంలో ఖాళీ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలిపారు.

అనంతరం 11 వార్డులో పినాకి హాస్పిటల్ ప్రక్కన సుమారుగా రెండు ఎకరాలు ఖాళీగా బహిరంగ ప్రదేశం సర్వే చేపట్టి చుట్టూ రక్షణ గోడ నిర్మించి రెండు ప్రధాన గేట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహన ఇంజనీర్ ప్రాజెక్ట్ వి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిలాని దిలీప్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి ప్రధాన సమస్య ప్లాస్టిక్కే అని, దాని నిర్మూలనకు ప్రజల సహకారంతో కృషి చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. మగళవారం ఆయన బీచ్ రోడ్డు ప్రాంతంలోని పలు పాయింట్ లలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన విశాఖ సాగర తీర వెంబడి ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుడతారని, దాదాపు 20 వేల మంది ప్రజలు, వివిధ సంస్థల ప్రతినిధులు, స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు, అధికారులు పాల్గొంటారని వారికి ఏ అసౌకర్యం కలగకుండా త్రాగు నీరు లాంటి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 40 పాయింట్ లను గుర్తించి ఆయా ప్రాంతాలలో బీచ్ శుభ్రత చేపట్టడం జరుగుతుందని తెలిపారు. న్యూ యార్క్ ఎన్జిఓ సంస్థ "పార్లే ఫర్ ది ఓషన్" ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సహకారం అందిస్తారని తెలిపారు. తీరం వెంబడి ఉన్న వ్యర్థాలను వాహనం ద్వారా వెంటవెంటనే డంపింగు యార్డుకు తరలింపు చేసేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. చాలా చోట్ల బహిరంగ మల మూత్ర విసర్జన జరుగుతుందని, ఆయా ప్రాంతాలలో నిఘా వుంచి బహిరంగ మల మూత్ర విసర్జన జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## అమరావతి తీర్పుపై హైకోర్టులో జగన్ సర్కార్ రివ్యూ పిటిషన్ ?

ఏపీలో అమరావతి రాజధాని పనుల వ్యవహారం మరోసారి హైకోర్టులో విచారణకు వచ్చింది. హైకోర్టు తీర్పు మేరకు పనులు జరగడం లేదని, ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని రైతులు పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని హైకోర్టు విచారిస్తున్న సమయంలోనే రైతులు సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టులో రైతులు దాఖలు చేసిన ఎస్ఎల్పీ అంశం ఇవాళ విచారణ సందర్భంగా చర్చకు వచ్చింది.

రాజధాని పనులకు సంబంధించి ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన స్టేటస్ రిపోర్టును పరిశీలించిన హైకోర్టు.. రైతుల తరఫున న్యాయవాది వాదనలు విన్నది. రాజధానిలో ఎటువంటి పనులు చేపట్టలేదని, పురోగతి కూడా లేదని.. రైతుల తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే సుప్రీంకోర్టు లో ఎస్ఎల్?పీ వేశారా? అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు తీర్పులో రైతుల పరిహారానికి సంబంధించి తిరస్కరించడంతో.. దానిపై మాత్రమే ఎస్ఎల్పీ వేశామని, హైకోర్టు తీర్పును మాత్రం వ్యతిరేకించలేదని రైతుల తరఫు న్యాయవాది తెలిపారు.

ఏపీలో ఖైదీలకు ఇచ్చిన క్షమాభిక్ష పై అభ్యంతరాలు అలాగే ప్రభుత్వం నుంచి కూడా సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశారా? అని ఏజీని హైకోర్టు ధర్మాసనం ప్రశ్మించింది. దీనిపై స్పందించిన ఏజీ.. అమరావతిపై తీర్పును సమీక్షించాలని హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేయబోతున్నామని సమాధానమిచ్చారు. సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ పెండింగ్‌లో ఉన్న సమయంలో.. హైకోర్టులో విచారణ సబబా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. మరోవైపు హైకోర్టు తీర్పులో తాము కోరిన అంశాలు తిరస్కరించడంతో.. వాటిపై మాత్రమే సుప్రీం కోర్టుకు వెళ్లామని రైతుల తరఫు లాయర్ మురళీధర్ కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం సకాలంలో తీర్పును అమలు చేయకపోవడంతోనే.. హైకోర్టులోనే కోర్టు ధిక్కార పిటిషన్ కూడా వేశామన్నారు. అయితే ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ ఇచ్చింది కాబట్టి ఆ నివేదికపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ రాజధాని కేసులపై విచారణ ను అక్టోబర్ 17వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధి పనులు ఆగడానికి వీల్లేదు



**విజయనగరం:** ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలోని అభివృద్ధి పనులు ఆగడానికి వీల్లేదని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదార్లను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పనులను గుర్తించి ముందుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ప్రారంభంకాని పనులకు వచ్చే నెల 7వ తేదీలోగా శంకుస్థాపనలు చేయాలని నిర్దేశించారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల సహకారంతో పనులను ప్రారంభించాలని, నిర్ణీత కాలంలోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ప్రారంభంకాని, అసంపూర్తిగా నిలిచిపోయిన పనులపై సమీక్షించే నిమిత్తం జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, విజయనగరం, పార్వతీపురం జిల్లాలకు చెందిన గుత్తేదార్లతో మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

జిల్లాలో ప్రభుత్వ అనుమతులు వచ్చి వివిధ కారణాలతో నిలిచిపోయిన పనుల తాజా పరిస్థితిపై ఆయన అధికారులను ఆరా తీశారు. పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను అటు అధికారులను, ఇటు గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు గుత్తేదార్లు సహకరించాలని ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. గుత్తేదార్లు నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేస్తే.. సంబంధిత బిల్లుల చెల్లింపు ప్రక్రియ వేగవంతంగా జరిగేలా తాను బాధ్యత వహిస్తానని ఛైర్మన్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ ప్యాకేజీలలో చేపట్టిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

**ప్రజా అవసరాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వండి:** ప్రజా అవసరాలను తీర్చే క్రమంలో ప్రభుత్వం గుర్తించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ స్పష్టం చేశారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలకు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోడ్లు, వంతెనలకు సంబంధించిన పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత కాలంలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. స్థలానికి సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పలువురు గుత్తేదార్లు జడ్పీ ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా సంబంధిత సాంకేతిక ప్రక్రియలను తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అధికారులు అన్నివిధాలా గుత్తేదార్లకు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. ఒకే గుత్తేదారుకు అన్ని పనులు కాకుండా విభజించి పలువురికి అప్పగించాలని, నిర్ణీత కాలంలోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణమేంటి:** సమీక్షలో భాగంగా ఒక్కో నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు తాజా పరిస్థితిని

(మిగతా 2లో)

# అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి సమస్యలను అధిగమించేలా అడుగులు వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను కోరారు. మంగళవారం తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్స్, నాడు - నేడు కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ పథకాలకు నిధుల కొరత లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. ఇప్పటివరకు జరిగిన పనులకు చెల్లింపులు కూడా జరిగాయని, బకాయిలు ఏమీ లేవని వివరించారు. ప్రభుత్వ ఆశయాలను సీరియస్ గా తీసుకోవాలని, కాంట్రాక్టర్లను పిలిచి పనులు వేగంగా పూర్తి చేయి%శీ%చాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అల్లూరి సీతారామరాజు జిల్లా కొంత వెనుకబడి ఉందని కేవలం 87 శాతం మాత్రమె సాధించందని తెలిపిన ముఖ్యమంత్రి, ఇటీవల అనుకోని వరదలు సంభవించటం ఒక కారణం ఐనప్పటికీ కలెక్టర్ మరింత చొరవ తీసుకోవాలని సూచించారు. వేతనదారులకు సగటు వేతనం రూ.205/- లుగా ఉందని, దీనిని రూ.240/-లకు తీసుకువెళ్లేలా చర్యలు



తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేసే బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని తెలిపారు. ఉపాధిహామీ ద్వారా చేపట్టే భవన నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 310 చోట్ల గ్రామ సచివాలయాలు గ్రౌండింగ్ కాలేదని, ఈ ప్రాంతాల్లో పనులు ప్రారంభించి డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలపై కూడా కలెక్టర్లు దృష్టి సారించాలని, వెనుకంజలో ఉన్న జిల్లా కలెక్టర్లు మరింత ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 2వ విడతలో నాడు - నేడు క్రింద చేపట్టిన పాఠశాలలు పూర్తికావాలని, కలెక్టర్లు ఈ విషయమై ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి పాఠశాల, ఆసుపత్రిలో ఫిర్యాదుల నెంబర్ ను ప్రకటించాలన్నారు.

డిజిటల్ లైబ్రరీలపై సమీక్షిస్తూ డిసెంబర్ నాటికి 4500 గ్రామ పంచాయతీల్లో ఫైబర్ ఆప్టికల్ కేబుల్ వేయాలని,ఇందుకు తగిన విధంగా కలెక్టర్లు దృష్టి సారించాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి, ప్రారంభం కాని చోట్ల ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. రీసర్వేను వీలైనంత త్వరగా పూర్తిచేసి, జగనన్నహక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేయాలని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా,డివిజన్,మండల స్థాయిలో నిర్వహించే స్పందనలో కలెక్టర్లు,జేసీలు, రెవిన్యూ డివిజనల్, జిల్లా, మండల అధికారులు విధిగా హాజరుకావాలని అన్నారు. స్పందనకు వచ్చే అర్జీదారులకు తృప్తిపరిచేలా శాఖాధిపతులు ఇచ్చే సమాధానాలు ఉండాలని, నిర్ణీత గడువులోగా అర్జీదారులకు వివరాలు అందజేయాలని సూచించారు. ఈ నెల 25న నేతన్న నేస్తం, వచ్చే నెల 22న వై.ఎస్.ఆర్.చేయూత లబ్ధిదారులకు అందించనున్నామని, లబ్ధిదారుల వివరాలు అందరికీ తెలిసేలా ప్రదర్శించాలన్నారు. సచివాలయ సిబ్బంది సహకారంతో దిశా యాప్ ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సుజాత, పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్ జవహర్, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు డిఆర్డిఎ పధక సంచాలకులు, వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.


పంచాంగం

బుధవారం 24-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : ద్వాదశి ఉ. 08.30 త. త్రయోదశి
నక్షత్రం : పునర్వసు మ. 01.36
వర్జ్యం : రా. 10.28 ల 12.14 వ.





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## బాబా రాందేవ్ అల్లోపతి వైద్యులను ఎందుకు నిందిస్తుంటారు?: సుప్రీంకోర్టు



ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ అల్లోపతి వంటి ఆధునిక వైద్య విధానాలపై తరచుగా వ్యాఖ్యలు చేస్తుండడం పై సుప్రీంకోర్టు విమర్శనాత్మకంగా స్పందించింది. 'బాబా రాందేవ్ అల్లోపతి వైద్యులను నిందిస్తుంటారు ఎందుకు?' అంటూ అసహనం ప్రదర్శించింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన ఓ పిటిషన్ పై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. అల్లోపతి వైద్య విధానంపైనా, అల్లోపతి వైద్యులపైనా వ్యతిరేక ప్రచారం చేస్తున్నారంటూ ఆ పిటిషన్ లో ఆరోపించారు.

దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు... ఇప్పటికే యోగాకు అత్యంత ప్రజాదరణ తెచ్చిపెట్టిన బాబా రాందేవ్, ఆయుర్వేదానికి కూడా అలాగే ప్రజాదరణ కల్పించేలా ప్రచారం చేసుకోవచ్చని, అంతేతప్ప ఇతర వైద్య విధానాలను తప్పుబట్టడం సరికాదని హితవు పలికింది. 'మీరు అనుసరించే వైద్య విధానాలు అన్ని రుగ్మతలను నయం చేస్తాయన్న గ్యారంటీ ఏమైనా ఉందా?' అని బాబా రాందేవ్ ను ప్రశ్నించింది.

కొవిడ్ సంక్షోభ సమయంలో రాందేవ్ చేసిన వ్యాఖ్యలు డాక్టర్లకు ఆగ్రహం తెప్పించాయి. కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న అనేకమంది డాక్టర్లు మృత్యువాత పడ్డారని, అల్లోపతి ఒక మూర్ఖ వైద్య విధానం అని రాందేవ్ వ్యాఖ్యానించారు.

## వై.వి సుబ్బారెడ్డిని కలిసిన పతివాడ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, మద్దిలపాలెం వైఎస్ఆర్ సిపి పార్టీ కార్యాలయం లో అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజనల్ కో- ఆర్డినేటర్ , టిటిడి చైర్మన్ వై. వి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.పీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ . పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు మనబడి నాడు-నేడు అభివృద్ధి కార్యక్రమా లు వివరించారు .

## మత్తుపదార్ధాల వల్ల కలిగే అనర్ధాలను వివరించాలి



**విజయనగరం:** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలవల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సూచించారు. నష ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా తన ఛాంబర్‌లో వివిధ విద్యాశాఖల అధికారులతో, కలెక్టర్ తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువతను మత్తుపదార్థాలనుంచి విముక్తి కల్గించాలని కోరారు. దీనిపై పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, వీటి వాడకం వల్ల కలిగే నష్టాలను, దుష్పరిణామాలను వివరించాలని సూచించారు. దీనిలో భాగంగా ప్రతీ విద్యాసంస్థలో ఫెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. మత్తుపదార్థాలను వాడబోమంటూ, విద్యార్థులచేత ప్రతిజ్ఞలు చేయించాలని సూచించారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల జీవితాలు ఎలా నాశనం అయిపోతాయో తెలియజేయాలని అన్నారు. అలాగే మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల కొనుగోలు, విక్రయాలు చేపట్టినా, వాటిని వినియోగించినా చట్టప్రకారం నేరమని, వాటికి పడే శిక్షల గురించి తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు.

ఈ సమావేశంలో జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ కె.బాబులు, డిఇఓ కె.వెంకటేశ్వర్రావు, సమగ్ర శిక్ష పిఓ డాక్టర్ వి.స్వామినాయుడు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఎడి జగదీష్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాజకీయ తీరంలో ఎగసిపడుతున్న 'జనసేన' అలలు



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పటివరకు పొత్తులపై స్పష్టత రాలేదు. కానీ అందరి దృష్టి జనసేనపైనే ఉంది. కింగ్ అవకపోయినా కింగ్‌మేకర్‌గా ఉండాలనే ఆకాంక్షను పవన్ వ్యక్తపరుస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలురైతులకు తన సొంత నగదును నష్టపరిహారంగా అందజేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. అక్టోబరు 5వ తేదీన నుంచి బస్సుయాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఏ సమావేశంలోనైనా ఆయన అధికార వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.

పవన్ కల్యాణ్ దూకుడు రాజకీయం తెలుగుదేశం, వైసీపీలోని కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేల్లో గుబులు రేకెత్తిస్తోంది. పవన్ కల్యాణ్ బరిలో ఉన్నప్పటికీ 2019 ఎన్నికల్లో కాపు సామాజికవర్గానికి చెందినవారు ఎక్కువ శాతం వైసీపీవైపు మొగ్గుచూపారు. ఆ ఎన్నికల్లో మొత్తం 30 మంది కాపు సామాజికవర్గ ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. ఎక్కువ సంఖ్యలో ఓట్లు వైసీపీకే పడ్డాయి. ఈ 30 మందిలో గంటా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు, నిమ్మకాయల చినరాజప్ప తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికవగా, మిగతా 27 మంది వైసీపీ తరపున ఎన్నికయ్యారు. ప్రభుత్వం కూడా వారికి ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి గౌరవించింది.

బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న జనసేన తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంటే విజయం కోసం తాము ఎటువంటి వ్యూహాన్ని అవలంబించాలనే యోచనలో వైసీపీ ఎమ్మెల్యేలున్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో అధికార పార్టీకి నష్టం జరిగే అవకాశాలు కనపడుతున్నాయి. కాపు సామాజికవర్గ ఓటర్లను పవన్ కొన్నాళ్లుగా ఏకీకృతం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తాను ఒంటరిగా నిలబడినప్పటికీ కనీసం ఉభయ గోదావరి జిల్లాలతోపాటు కాపుల ప్రాబల్యం ఉన్న ఇతర నియోజకవర్గాల్లో గుంపగుత్తగా కాపులు జనసేనకు ఓటేసేలా ఆయన ప్రణాళికలు రచించుకుంటున్నారు.

కాపు సామాజికవర్గ ఓట్లు చేజారిపోతే ఆ లోటును బీసీ ఓటుబ్యాంకు ద్వారా ముఖ్యమంత్రి జగన్ పూడ్చుకోవాలనుకుంటున్నారు. అందుకు తగ్గట్లుగా పథకాలను ప్రకటిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీల ఓటుబ్యాంకే కీలకంగా మారబోతోందని జగన్ భావన. అందుకు తగ్గట్లుగా ఆయన వ్యూహరచన చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి బీసీల ఓటుబ్యాంకును చీలుస్తున్నారనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో జనసేన ప్రభావం వల్ల కాపు ఓట్లకు గండిపడుతుందని అంచనా వేస్తున్నారు.

## ఇండియాలో తగ్గుముఖం పట్టిన కరోనా



దేశంలో కరోనా వ్యాప్తి క్రమంగా నెమ్మదిస్తోంది. ప్రస్తుతం కేసులు నమోదవుతున్న తీరు చూస్తుంటే మహమ్మారి అదుపులోకి వస్తున్నట్టే కనిపిస్తోంది. గత 24 గంటల్లో 3.91 లక్షల మందికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా 8,586 మందికి కరోనా నిర్ధారణ అయింది. వీరిలో కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనే వెయ్యికి పైగా చెప్పున కేసులు వచ్చాయి. మరోవైపు గత 24 గంటల్లో 9,680 మంది కరోనా నుంచి కోలుకోగా... 48 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో దేశంలో యాక్టివ్ కేసులు లక్షకు దిగువకు రావడం గమనార్హం. ప్రస్తుతం దేశంలోని క్రియాశీల కేసుల సంఖ్య 96,506కి తగ్గింది. ప్రస్తుతం దేశంలో రికవరీ రేటు 98.59 శాతంగా, క్రియాశీల రేటు 0.22 శాతంగా ఉన్నాయి. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 210 కోట్లకు పైగా కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశారు. నిన్న ఒక్క రోజే 29.25 లక్షల మంది వ్యాక్సిన్ వేయించుకున్నారు.

## లైఫ్‌స్టైల్ స్టోర్‌లు శరదృతువు/శీతాకాలపు సేకరణను ప్రారంభించినందున ఇది స్టైల్‌గా మారడానికి సమయం ఆసన్నమైంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ గమ్యస్థానమైన లైఫ్‌స్టైల్, దాని శరదృతువు/శీతాకాలపు కలెక్షన్‌ను లాంచ్ చేసింది, ఇది అధిక ఫ్యాషన్ మరియు గొప్ప ధరల సమ్మేళనం. ఈ సీజన్‌లో తప్పనిసరిగా ఉండాల్సిన వాటితో తమ స్టైల్ మరియు ఫ్యాషన్ ఎంపికలను ఎలివేట్ చేయడానికి ఎదురుచూస్తున్న ఫ్యాషన్ ఔత్సాహికులందరినీ కొత్త శ్రేణి ఖచ్చితంగా ఆశ్చర్యపరుస్తుంది. సేకరణలో ఫ్యాషన్-ఫార్వర్డ్ మరియు సమకాలీన ముక్కలు ఉన్నాయి, ఇవి స్టైల్ అప్ చేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తాయి.

దాని కొత్త సేకరణను ప్రారంభించడంతో, లైఫ్‌స్టైల్ మీ ఫ్యాషన్ గేమ్‌ను చిక్ ఎసెన్షియల్‌లతో సమం చేయడానికి మీకు అధికారం ఇస్తుంది, ఇది రంగులు, ప్రింట్లు మరియు సిల్హౌట్‌ల యొక్క సరైన కలగలుపుతో సీజన్ యొక్క వైబ్‌ని ఖచ్చితంగా క్యాప్చర్ చేస్తుంది. ఏ సందర్భం అయినా, అది వర్కవుట్ అయినా లేదా పని చేసినా, లేదా సన్నిహితులతో కలిసి బ్రంచ్ పార్టీ అయినా, తల తిప్పేలా ఉండేలా ఫ్యాషన్ స్టేట్‌మెంట్ చేయండి.

ఈ సేకరణలో భారతీయ డిజైనర్ స్పేస్ నుండి ప్రేరణ పొందిన పాస్టెల్స్ మరియు పెయింటర్లీ ఫ్లోరల్స్‌లో కొత్త శ్రేణి ట్రెండీ మరియు కాంటెంపరరీ ఎథ్నిక్ వేర్ ఉన్నాయి, ఈ సీజన్‌లో మీ ఉత్సవాలను మరింత మెరిపిస్తుంది.

కొత్త సేకరణ పురుషుల దుస్తులు మరియు మహిళల దుస్తులు రెండింటిలోనూ ప్రత్యేకమైన మరియు సమకాలీన పోకడలను వాగ్దానం చేస్తుంది. మహిళా షాపర్‌లు ఆసక్తికరమైన సిల్హౌట్‌లతో కూడిన పాప్ డ్రెస్‌లను చూసి ఆనందపడతారు మరియు ఓంబ్రే సీక్వెన్స్, మెటాలిక్ ట్రిమ్‌లు మరియు కార్సెట్‌లతో కూడిన చిక్ పార్టీవేర్‌లను మీ చేతుల్లోకి తీసుకోవచ్చు - మీరు '%2ఖ%' వైబ్‌ని నెయిల్ చేయడానికి అవసరమైన ప్రతిదీ. మరియు జాక్వర్డ్ కో-ఆర్డ్‌లు, జామెట్రిక్ ప్రింట్లు మరియు ఫ్లోరల్ క్రాప్ టాప్‌లతో ఫ్లేర్డ్ బాటమ్‌లతో 70ల నాటి ఫ్యాషన్‌ను పునరుజ్జీవింపజేసే సీజన్ ఇది. డెనిమ్‌లు డైసీ మరియు చెకర్‌బోర్డ్ ప్రింట్‌లతో చల్లగా ఉన్నాయి.

(మొదటి పేజీ తరువాయిలు)

### కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం సమీక్ష.. కీలక ఆదేశాలు

2021-22లో ఏపీ స్థూల ఉత్పత్తి వృద్ధిరేటు 11.43 శాతంగా నిలవడం సంతోషకరం. దేశ వృద్ధిరేటు కంటే అధికంగా ఉంది. పారదర్శక విధానాలే ఈ వృద్ధికి మూలకారణమని భావిస్తున్నా. ఆగస్టు 25న నేతన్న నేస్తం. సెప్టెంబర్ 22న వైఎస్సార్ చేయూత కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు.

### ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధి పనులు ఆగడానికి వీల్లేదు

జడ్పీ ఛైర్మన్ తెలుసుకున్నారు. పలుచోట్ల ఇంకా పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల పంచాయతీ రాజ్ ఇంజనీర్లను, ఎంపీడీవోలను, గుత్తేదార్లను పిలిపించి నియోజవర్గం వారీగా సమీక్షించారు.

సమావేశంలో ఎమ్మెల్సీ విక్రాంత్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. గుప్తా, ఈఈ నాయుడు, జడ్పీ సీఈవో అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ విభాగానికి చెందిన డీఈలు, ఏఈలు, జేఈలు, ఉమ్మడి జిల్లాకు చెందిన గుత్తేదార్లు పాల్గొన్నారు.

### బంగారు జాడీలో చక్రవర్తి గుండె, ప్రత్యేక విమానంలో తరలింపు, సైనిక లాంఛనాలతో స్వాగతం

బంగారు జాడీలో రసాయనాలలో భద్రపరిచిన ఒక గుండెను పోర్చుగల్ నుంచి ప్రత్యేక సైనిక విమానంలో బ్రెజిల్ రాజధాని బ్రసీలియాకు తీసుకొచ్చారు. అది బ్రెజిల్‌ను పరిపాలించిన మొట్టమొదటి చక్రవర్తి మొదటి డామ్ పెడ్రో గుండె. బ్రెజిల్ చారిత్రక, రాజకీయ, భౌగోళిక నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన చక్రవర్తి ఆయన.

బ్రెజిల్ స్వాతంత్ర్యం సాధించి 200 సంవత్సరాలు అయిన సందర్భంగా.. చక్రవర్తి పెడ్రో-1 గుండెను సైనిక విమానంలో బ్రసీలియాకు తెప్పించారు. అక్కడి సైనిక స్థావరంలో పూర్తి సైనిక లాంఛనాలతో ఈ గుండెకు స్వాగతం పలికారు. జాడీలో ఫార్మాల్డిహైడ్ ద్రావణంలో భద్రపరిచి ఉంచిన ఈ గుండెను ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయంలో ప్రజల సందర్శన కోసం ప్రదర్శిస్తారు. దానికి ముందు ఈ గుండెకు సైనిక వందనం సమర్పిస్తారు. వచ్చే నెల, అంటే సెప్టెంబర్ 7వ తేదీన బ్రెజిల్ స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత.. మొదటి పెడ్రో గుండెను తిరిగి పోర్చుగల్‌కు తిరిగి పంపిస్తారు.

బ్రెజిల్ స్వాతంత్ర్య ద్విశతాబ్ది ఉత్సవాల కోసం మొదటి పెడ్రో గుండెను పోర్చుగల్ లోని పోర్టో నగరం నుంచి బ్రసీలియాకు తరలించటానికి పోర్చుగీసు అధికారులు అనుమతి ఇచ్చారు. పోర్టో నగర మేయర్ రుయి మొరియేరా కూడా బ్రెజిల్ వైమానిక దళ విమానంలో పెడ్రో గుండె వెంట వచ్చారు. ఆయన స్వయంగా తన చేతుల్లో ఈ గుండెను పట్టుకుని తెచ్చారు. మొదటి పెడ్రో గుండె "బ్రెజిల్ ప్రజల అభిమానంలో మునిగితేలిన తర్వాత" మళ్లీ పోర్చుగల్ తిరిగివస్తుందని మేయర్ మోరియేరా పేర్కొన్నారు.

"ఈ గుండెకు రాజ్యాధినేత హోదాతో స్వాగతం లభిస్తుంది. మొదటి డోమ్ పెడ్రో ఇంకా మన మధ్య సజీవంగా ఉన్నట్లుగానే ఈ గుండెను పరిగణిస్తారు" అని బ్రెజిల్ విదేశాంగ మంత్రత్వశాఖ ప్రొటోకాల్ చీఫ్ అలాన్ కొయెలో డి సీలోస్ చెప్పారు. ఆ గుండెకు తుపాకీ వందనం, సైనిక వందనం సహా పూర్తి సైనిక లాంఛనాలతో గౌరవం లభిస్తుంది. "జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. మొదటి డోమ్ పెడ్రో స్వయంగా స్వరపరిచిన స్వాతంత్ర్య గీతాన్ని కూడా ఆలపిస్తారు. డోమ్ పెడ్రో చక్రవర్తి మాత్రమే కాదు.. ఖాళీ సమయంలో మంచి సంగీతకారుడు కూడా" అని సీలోస్ తెలిపారు.

డోమ్ పెడ్రో 1798లో పోర్చుగల్ రాచకుటుంబంలో జన్మించాడు. ఆ కాలంలో బ్రెజిల్ కూడా ఆ రాచకుటుంబ వలస పాలనలో ఉండేది. ఆ కాలంలో పోర్చుగల్ మీద దండెత్తి వచ్చిన ఫ్రాన్స్ పాలకుడు నెపోలియన్ బోనపార్టీ సైన్యం నుంచి తప్పించుకోవటానికి పెడ్రో రాచకుటుంబం.. లిస్బన్ నుంచి నాటి పోర్చుగీసు వలస పాలనలో ఉన్న బ్రెజిల్‌కు పారిపోయి వచ్చింది. రాచకుటుంబం హడావుడిగా బయలు దేరినపుడు.. ఓడరేవుకు వెళ్లే దారిలో వీరి కాన్వాయ్ మీద జనం రాళ్లతో దాడి చేసినట్లు చరిత్రకారులు చెప్తారు. యూరప్ నుంచి ఒక రాచకుటుంబం నాటి 'నూతన ప్రపంచం' (అమెరికా ఖండాలు)లో అడుగు పెట్టటం అదే తొలిసారి. అలా ఓడల్లో బయలు దేరి 1808లో బ్రెజిల్ చేరుకుంది ఈ రాచకుటుంబం. అప్పుడు మొదటి పెడ్రో వయసు ఎనిమిదేళ్లు.

మొదటి పెడ్రో సంగీతం మీద ఆసక్తితో పలు వాద్యాలు నేర్చుకున్నారు. సంగీత విద్వాంసుడయ్యారు. రాజకీయవేత్త, కవి ఎవారిస్టో డా వేగా రాసిన బ్రెజిల్ స్వాతంత్ర్య గీతాన్ని స్వరపరిచింది చక్రవర్తి పెడ్రోనే. డోమ్ పెడ్రో తండ్రి నాలుగో కింగ్ జాన్ 1821లో పోర్చుగల్‌కు తిరిగి వెళ్లేటపుడు.. అప్పటికి 22 ఏళ్ల వయసున్న తన కుమారుడు మొదటి పెడ్రోను తన ప్రతినిధిగా (రీజెంట్) బ్రెజిల్‌ను పరిపాలించటానికి ఉంచి వెళ్లాడు.

మొదటి పెడ్రో 1822 సెప్టెంబర్ 7వ తేదీన.. బ్రెజిల్ స్వాతంత్ర ప్రకటనను జారీ చేశాడు. ఆ తర్వాత బ్రెజిల్ చక్రవర్తిగా పట్టాభిషిక్తుడయ్యాడు. అనంతరం.. తన కూతురు పోర్చుగల్ సింహాసనాన్ని అధిష్టించే హక్కు కోసం పోరాడటానికి మొదటి పెడ్రో పోర్చుగల్ వెళ్లాడు. అయితే 35 ఏళ్ల వయసులోనే క్షయ వ్యాధి వల్ల చనిపోయాడు. మరణశయ్యపై ఉన్న పెడ్రో చక్రవర్తి.. తన శరీరం నుంచి గుండెను బయటకు తీసి, పోర్టో నగరానికి తీసుకువెళ్లాలని కోరాడు. అలా ఆయన గుండెను తీసి పోర్టో నగరంలోని అవర్ లేడీ ఆఫ్ లాపా చర్చిలో పూజా వేదిక మీద ఉంచారు. బ్రెజిల్ 150వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం 1972లో మొదటి పెడ్రో భౌతికకాయాన్ని బ్రెజిల్‌కు తరలించారు. ఆ భౌతికకాయాన్ని సావోపాలో నగరంలో భద్రపరిచారు.

ఇప్పుడు మొదటి పెడ్రో గుండెను బ్రెజిల్‌కు తెప్పించటం.. వివాదాన్ని రేకెత్తించింది. అక్టోబర్ 2న బ్రెజిల్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత దేశాధ్యక్షుడు జేర్ బొల్సొనారో ఈ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తున్నారు. అయితే.. మాజీ అధ్యక్షుడు లులా డి సిల్వా కన్నా ఆయన వెనుకబడి ఉన్నారని ఎన్నికల సర్వేలు చెప్తున్నాయి. ఈ నేపథ్యంలో బొల్సొనారో.. చక్రవర్తి పెడ్రో గుండెను రాజకీయంగా వాడుకుంటున్నారని ఆయన విమర్శకులు తప్పుపడుతున్నారు. "దేశభక్తిని, జాతీయవాదాన్ని పెంపొందించే జాతీయ చిహ్నాల పట్ల.. బొల్సొనారోలో, 2018లో ఆయనను ఎన్నుకున్న మితవాద ప్రజానీకంలో చాలా ఆకర్షణ ఉంది. అందుకే.. బ్రెజిల్ 1889 నుంచి గణతంత్ర దేశంగా ఉన్నప్పటికీ.. నాటి రాచరిక పాలనా కాలపు ప్రతీకలకు ప్రాధాన్యం ఇస్తున్నారు" అని బీబీసీ బ్రెజిల్ జర్నలిస్ట్ కమిల్లా మోటా పేర్కొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 24-8-2022


## గురువాయూరు - కేరళ

కేరళలోని పవిత్రమైన విష్ణుక్షేత్రం. ఇది త్రిసూర్ జిల్లాలోని పట్టణం, పురపాలకసంఘం. దక్షిణ ద్వారకగా పిలవబడే ఈ క్షేత్రంలో శ్రీకృష్ణుడు 'గురువాయూరప్పన్' అనే పేరుతో కొలవబడుతున్నాడు.

నాలుగు చేతులలో పాంచజన్య శంఖం, సుదర్శన చక్రం, కౌమోదకం, పద్మాలయాలను ధరించి.. తులసి మాలలతో, ముగ్ధ మనోహర రూపంతో అలరించే బాలగోపాలుడి అలయం "గురువాయూర్".

కేరళలోని త్రిసూర్‌కు 30 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ ఆలయంలోని స్వామిని కన్నన్, ఉన్నికృష్ణన్ (బాలకృష్ణుడు), ఉనికన్నన్, గురువాయురప్పన్ అనే పేర్లతో కొలుస్తుంటారు.

శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య కారకులు గురు - వాయువులు కాబట్టి ఈ ఊరిని 'గురువాయూరు' (గురువుంవాయువుంఊరు) గా నిర్ణయించారు.

**వ్యుత్పత్తి** : శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య కారకులు గురు - వాయువులు కాబట్టి ఈ ఊరిని 'గురువాయూరు' (గురువుంవాయువుంఊరు) గా నిర్ణయించారు. శ్రీకృష్ణ దేవుడిని 'గురువాయూరప్పన్' అని భక్తిభావంతో పిలుస్తారు. దక్షిణ భారతంలో 'అప్ప' అనగా తండ్రి అనీ ప్రభువు, దేవుడు అనీ అర్థాలున్నాయి.

**పాతాళశిల**: ఐదువేల సంవత్సరాలక్రితం నాటిదిగా చెప్పే ఆలయ గర్భగుడిలోని నారాయణ విగ్రహం పౌరాణిక ప్రాశస్త్యమైనది. ఈ విగ్రహాన్ని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురూ ఆరాధించారని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. పాతాళశిలతో తయారైన ఈ విగ్రహాన్ని మొదట శివుడు బ్రహ్మకు ఇచ్చాడనీ ఆయన దాన్ని సంతానంకోసం తపిస్తోన్న సూతపాశరుషికి ప్రసాదించాడనీ ఆయన నుంచి వారసత్వంగా కశ్యప ప్రజాపతి అందుకోగా ఆయన దాన్ని వసుదేవుడికి అనుగ్రహించాడనీ, తండ్రి నుంచి దాన్ని శ్రీకృష్ణుడు అందుకుని ద్వారకలో ప్రతిష్ఠించి పూజించాడనీ పురాణాలు చెబుతున్నాయి. స్వర్గారోహణ సమయంలో కృష్ణుడు తన శిష్యుడైన ఉద్ధవుని పిలిచి 'త్వరలోనే ద్వారక సముద్రంలో మునిగిపోతుందనీ అప్పుడు ఈ విగ్రహం నీళ్లలో తేలుతుందనీ దాన్ని దేవతల గురువైన బృహస్పతికి అందజేయమ'నీ చెప్పాడని పురాణప్రతీతి. ఉద్ధవుని సందేశం ప్రకారం బృహస్పతి- వాయుదేవుడి సహాయంతో కేరళ తీరానికి వచ్చాడట. అక్కడ ఓ కోనేరు సమీపంలో శివుడు తపస్సు చేస్తూ కనిపించి ఆ విగ్రహాన్ని కోనేటి ఒడ్డున ప్రతిష్ఠించమని చెప్పాడట. అదే ఈ విగ్రహ ప్రాశస్త్యం. ఆ కోనేరే నేటి రుద్రతీర్థం. గురువు-వాయువు ఇద్దరూ కలిసి ప్రతిష్ఠించడంవల్లే ఈ ప్రాంతం గురువాయూర్‌గా ప్రసిద్ధిచెందింది. తరవాత శివుడు పార్వతిని తీసుకుని అక్కడ నుంచి సరస్సు అవతలి ఒడ్డుకు వెళ్లిపోయాడనీ అంటారు. అదే ప్రస్తుతం శివాలయం ఉన్న మామ్మియూర్. మొదట ఇక్కడ ఆలయాన్ని విశ్వకర్మ నిర్మించగా పాండ్యరాజులు పునర్నిర్మించారనీ తరవాత భక్తులు ఇచ్చిన విరాళాలతో అభివృద్ధి చేశారనీ చెబుతారు.

**నారాయణీయం**: గురువాయురప్ప బాలకృష్ణుడి రూపంలో భక్తులకీ అర్చకులకీ కలల్లో కనిపించి వాళ్ల తప్పొప్పుల్ని విప్పిచెప్పిన వైనం గురించిన గాథలెన్నో. ఆయన గురించి భక్తులూ, పురాణేతిహాసాలూ చెప్పేవన్నీ ఒక ఎత్తు. కవితాత్మకంగా కృష్ణుణ్ణి కీర్తిస్తూ నారాయణ భట్టాతిరి రాసిన నారాయణీయం మరో ఎత్తు. 16వ శతాబ్దంలో జన్మించిన నారాయణ భట్టాతిరి పదహారేళ్లకే వేద శాస్త్రాలు ఔపోసన పట్టాడట. ఇరవై యేడేళ్లకే పక్షవాతం, కీళ్లనొప్పులతో బాధపడ్డాడట. ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోవడంతో గురువాయురప్ప పాదాల చెంత చేరాక స్వస్థత చేకూరడంతో మహావిష్ణువు అవతారంగా కృష్ణుణ్ణి స్తుతిస్తూ నారాయణీయం రచించారట.

భక్తులు గురువాయురప్పని కన్నన్, ఉన్నికృష్ణన్, బాలకృష్ణన్... అంటూ పలుపేర్లతో అర్చిస్తారు. ప్రధానపూజారి వేకువజామున 3 గంటలకే పచ్చిమంచినీళ్లు కూడా ముట్టకుండా ఆలయంలోకి ప్రవేశించి నాదస్వరంతో చిన్నికృష్ణుణ్ణి నిద్రలేపుతారు. దీన్నే నిర్మాల్యదర్శనం అంటారు. రోజూ విగ్రహాన్ని పాలు, గులాబీఅత్తరు, కొబ్బరినీళ్లు, గంధాలతో అభిషేకించి, పట్టుపీతాంబరాలూ స్వర్ణాభరణాలతో అలంకరిస్తారు. బియ్యప్పిండి, బెల్లం, నెయ్యితో చేసిన తీపిరొట్టెలుబీ కొబ్బరి ఉండలు కొబ్బరిపాలు, బెల్లం, బియ్యంతో చేసిన పాయసం పాలలో ఉడికించిన పిండిరొట్టెల్ని స్వామికి నైవేద్యంగా పెడతారు. పుత్తడితో చేసిన స్వామి ఉత్సవవిగ్రహాన్ని అంబారీ ఎక్కించి మేళతాళాలతో ప్రహరీలోపల ఆలయం చుట్టూ మూడుసార్లు తిప్పుకొస్తారు. 108 దివ్యదేశాల్లో ఈ ఆలయం లేకపోయినప్పటికీ వేదపద్ధతిలో పూజలు నిర్వహించడంవల్లే వైష్ణవులకు గురువాయూర్ పరమపవిత్ర ప్రదేశంగా మారింది.

**అన్నప్రాశన**: గురువాయురప్ప సన్నిధిలో రోజూ ఎంతోమంది చిన్నారులకు అన్నప్రాశన నిర్వహిస్తారు. ఇలా చేయడంవల్ల భవిష్యత్తులో ఆ పిల్లలకి ఎలాంటి విపత్తూ వాటిల్లదనేది భక్తుల విశ్వాసం. అలాగే స్వామిసమక్షంలో వివాహబంధం ద్వారా ఒక్కటైతే జీవితం ఆనందమయంగా ఉంటుందన్న నమ్మకంతో ప్రముఖుల నుంచి సామాన్యులవరకూ ఇక్కడ పెళ్లిళ్లు చేసుకునేందుకు ఇష్టపడతారు. అందుకే కేరళలో మరే గుడిలో లేనన్ని కల్యాణాలు ఇక్కడ జరుగుతుంటాయి. ఇక్కడ నిత్యం జరిగే మరో వేడుక తులాభారం. తమ బరువుకి సమానంగా అరటిపండ్లు, బెల్లం, కొబ్బరికాయలు, పంచదారల్ని స్వామివారికి నివేదిస్తారు భక్తులు.

## ఫార్మా పరిశ్రమలో ప్రమాదం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడమండలం ఫార్మసిటీలో సోమవారం రాత్రి ఆప్తోమ ఆప్టమస్ పరిశ్రమలో రిసీవర్ పైప్ లైన్ నుంచి థైనాల్ క్లోరైడ్ రసాయనం లీక్ అవడంతో దట్టంగా పొగలు పరిశ్రమను చుట్టుముట్టిందని సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మంగళవారం పత్రిక సమావేశంలో తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొడక్షన్ బ్లాక్ వన్ లో పై అంతస్తులో ఉన్న రిసీవర్ పైపులైనుకు రంధ్రం ఏర్పడి థైనాల్ క్లోరైడ్ రసాయనం లీకై గాలిలో కలిసిపోవడంతో ఒక్కసారిగా పొగ రూపంలో చుట్టూ ఉన్న పరిశ్రమలను కమ్మేసిందని అన్నారు. పరిశ్రమంలో ఉన్న భద్రత సిబ్బంది ఇతర పరిశ్రమలో ఉన్న భద్రత సిబ్బంది సహకారంతో ఈ రంధ్రాన్ని మూసివేయడానికి చర్యలు చేపట్టి అదుపులోకి తెచ్చారు

ఒకసారిగా వాయువులు పరిశ్రమతో పాటు పక్కనే ఉన్న పరిశ్రమలకు వ్యాపించడంతో ఏం జరిగిందో తెలియలేని ఆందోళనకర పరిస్థితి ఏర్పడిందని దీనిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. నిత్యం పరిశ్రమలో భద్రత ఆడిట్ నిర్వహించకపోవడం వలన మెయింటినెన్స్ సక్రమంగా లేకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని గనిశెట్టి అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పార్టీ శ్రేణులకు అందుబాటులో జిల్లా కార్యాలయాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు కార్యక్రమం ద్వారా రోజుకు 10 సచివాలయాలు తమ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని టీటీడీ దేవస్థానం చైర్మన్, ఉత్తరాంధ్ర వైసీపీ పార్టీ ఇన్‌ఛార్జి వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కొత్తూరు కాలేజీ జంక్షన్ నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా పార్టీ కార్యాలయాన్ని సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన 26 జిల్లాల్లో వైసీపీ జిల్లా కార్యాలయాన్ని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పార్టీ అధ్యక్షులు కార్యాలయంలో సమయానికి అందుబాటులో లేనప్పటికీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని సుబ్బారెడ్డి తెలిపారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు వైవీ సుబ్బారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబూరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్, డాక్టర్ విష్ణుమూర్తి, జెడ్పీ వైస్ చైర్మన్ భీశెట్టి వరహాసత్యవతి, సోమలింగపాలెం మాజీ సర్పంచ్ కర్రి జయలక్ష్మి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబీ, సకలా గోవింద్, పెతకంశెట్టి జగన్మోహన్, ఏవీ రత్నకుమారి, పద్మ, నారపిన్ని చంద్రశేఖర్, కొత్తూరు సర్పంచ్ సప్పారపు లక్ష్మి, కో%--%ఆప్షన్ జెడ్పీటీసీ పి.జోసఫ్, కొణతాల సత్యనారాయణ, కర్రి శివుడు, కాండ్రేగుల కృష్ణ అప్పారావు, రేబాక మధుబాబు, ఇంద్రకుమార్, పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుబ్బారెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## డైట్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు జాతీయస్థాయి గుర్తింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డైట్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి మిషన్ అమృత్ సరోవర్ ఇంటర్న్‌షిప్ లభించింది. ఆజాది కాఅమృత్ మహోత్సవ ను పురస్కరించుకుని ఈ ఇంటర్న్‌షిప్ ను ప్రారంభించిన అఖిల భారత సాంకేతిక విద్యామండలి దేశం మొత్తం మీద కేవలం 233 విద్యాసంస్థలకు అవకాశం ఇవ్వడమైనది. డైట్ కళాశాల విద్యార్థులకు సామర్లకోట లోని భీమేశ్వర స్వామి ఆలయ పుష్కరిణి పరిశోధన, భవిష్యతు అభివృద్ధి పనులు అప్పగించారు. ఈ పరిశోధనకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి రెండు లక్షల రూపాయలు అందజేశారు. ఇన్స్టిట్యూట్ నోడల్ ఆఫీసర్ ఎస్ రాము గారిని ఇంటర్న్‌షిప్ కు ఎంపిక అయిన 16 మంది విద్యార్థులను సామర్లకోట ఆర్కియోలాజికల్ సర్వే అఫ్ ఇండియా అధికారులు పరిశోధన మరియు ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు అభినందించి సన్మానించడం జరిగింది. అఖిల భారత సాంకేతిక విద్యామండలి వారు భారత దేశం మొత్తం మీద పాల్గొన్న 5000 పైగా విద్యార్థులలో టాప్ 25 మందిని ఎంపిక చేసారు . ఐ ఐ టి లు, ఎన్ ఐ టి లు, గవర్నమెంట్ యూనివర్సిటీస్ వంటి తదితర ఇన్స్టిట్యూషన్స్ తో పోటీ పడి డైట్ కళాశాల విద్యార్థులు 2 స్థానాలు సంపాదించారు అని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ గారు తెలిపారు. ఈ విద్యార్థులకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి వారు 20వేల రూపాయలు, సర్టిఫికెట్ అందజేస్తారు అని కళాశాల ప్రిన్సిపాల్ డా. చల్లానరసింహం తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి 150వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం పార్లమెంటరీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులుకి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన ఆస్తిని కూడా పణంగా పెట్టి దేశభక్తిని చాటుకున్నారని బ్రిటిష్ వారికి ఎదురొడి రండిరా కాల్చండరా అని గుండె లెదిరించి నిలుచున్న మహా ధైర్యశాలి, దేశభక్తుడని నాగ జగదీష్ కొనియాడారు. తన యావద ఆస్తిని దేశం కోసం స్వాతంత్ర సంగ్రామంలో దారపోసారని అటువంటి మహనీయులు చరిత్ర పుటలలో నిలుస్తారని న్యాయవృత్తుల్లో లక్షలాది రూపాయల సంపాదించే రోజుల్లో ఆస్తిని అంతా కూడా స్వాతంత్ర సమర్జన కోసమే ఖర్చు చేశారని ఇటువంటి స్వాతంత్ర సమరయోధులు దేశంలో మచ్చుకు కూడా కనబడటం లేదని ఎంతసేపు దోచుకోవడం దాచుకోవడమే తప్పదేశభక్తి ఎక్కడ కానరావడం లేదని నాగ జగదీష్ అవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలోకొట్ని రామకృష్ణ కుప్పిలి జగన్ సురే సతీష్ విల్లూరి రమణబాబు సాలాపు నాయుడు కాండ్రేగుల సత్యనారాయణ వానపల్లి కోటేశ్వరరావు మారిశెట్టి శంకర్రావు డివివి అప్పారావు దూలం ప్రసాద్ మల్ల శివన్నారాయణ సదరం శివ అప్పారావు బుద్ధ భువనేశ్వరరావు దాడి కోటి విల్లూరి సత్తిబాబు మల్ల రామ్ బుజ్జి మల్ల జగన్ బీసెట్టి శివ చదరం చిన్న నూకరాజు ఆకుల నానాజీ కాండ్రేగుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ జగదీష్ ను సత్కరించిన గౌరీ సంఘం పాలకవర్గం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో పాలకవర్గ సభ్యులు డాక్టరేట్ గౌరవం పొందిన అనకాపల్లి కి చెందిన మల్ల జగదీష్ ని మంగళవారం సత్కరించారు. జగదీష్ కంప్యూటర్ సైన్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విభాగంలో ఎన్ఐటి తిరుచినా పల్లిలో డాక్టరేట్ ప్రదానం జరిగింది.జగదీష్ ప్రస్తుతం ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ సీనియర్ గ్రేడ్ వన్. వి .ఐ .టి .ఏ.పీ అమరావతి నందు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు .డాక్టరేట్ వచ్చిన సందర్భంగా గౌరీ పంచాయతన దేవాలయం కార్యవర్గం పాలకవర్గ సభ్యులు జగదీష్ గారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ పంచాయతన దేవాలయం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, .కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారికర్రీ శివసూర్యనారాయణ, ఏ ఎల్ నరసింహారావు, పెంటకోట బాలకృష్ణ ,పెంటకోట ఉమామహేశ్వర రావు, మల్ల సత్యనారాయణ. సన్యాసిరావు, శరగడం జగదీష్ అధిక సంఖ్యలో సభ్యులు వచ్చి వారిని సత్కరించారు.



శ్రీ కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలలో భాగంగా శ్రీ వివేకానంద అనాథ ఆశ్రమం వారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ హిందీ జర్నలిస్టు కె.వి.శర్మను సత్కరించారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

## సరితారాణికి ఏయూ డాక్టరేట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంగ్లీషు విభాగం నుంచి సరితా రాణి చుక్కకు డాక్టరేట్ లభించింది. ఏయూ విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ టీచర్ ఐడెంటిటీస్ ఆన్ టీచింగ్ ప్రాక్టీస్- ఏ స్టడీ ఆన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఇన్ సెలక్టెడ్ సెకండరీ స్కూల్స్ ఇన్ విశాఖపట్నం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను సరితా రాణి స్వీకరించారు. కార్యక్రమంలో విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్స్ కే.మాధవి, డా. రాణీ సుస్మిత, డీ.కీర్తి, పరిపాలన అధికారి ఈశ్వరరావు, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి. మణిరామ్ , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలగార్ల సంఘం నూతన కమిటీకి అభినందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో 2022-24 సంవత్సరాలకు కొలగార్ల సంఘానికి నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. సంఘ గౌరవ అధ్యక్షులు గరికి వెంకటరావు ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగాయి.మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధనాగ జగదీశ్వరరావు తెలుగుదేశంపార్లమెంట్ కార్యాలయంలో కమిటీ అధ్యక్షులు కొణతాల వెంకట కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు కాండ్రేగుల నాగ వెంకట అప్పారావు కార్యదర్శిదాడి బోగలిం ( కోటి) సహాయ కార్యదర్శిగా చదరం చిన్న నూకరాజు కోశాధికారి మల్ల రామకృష్ణ లను శాలువా తో సత్కరించి శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలు ఏమున్నా మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పాలగార్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎన్నుకున్న కమిటీ సభ్యులు గతంలో కంటే చురుగ్గా పనిచేయాలని వారి సంక్షేమానికి కృషి చేయాలని నాగ జగదీష్ హితువు పలికారు. కార్యక్రమంలో విల్లూరిరమణబాబు బుద్ధ భువనేశ్వరరావు విల్లూరి మాధవరావు విల్లూరి సత్తిబాబు బీశెట్టి శివ కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లెమన్ గ్రాస్ టీ తాగితే బీపీ తగ్గి గుండె సమస్యలు రావు



లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల హైబీపి, హై సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. డిజిటల్ జర్నల్ రీసెర్చ్‌గేట్‌లో ప్రచురించిన లెమన్ గ్రాస్‌పై ఓ కథనం ప్రకారం రోజూ లెమన్ గ్రాస్ టీ తాగే వ్యక్తులకి సిస్టోలిక్ రక్తపోటులో తగ్గుదల, డయాస్టొలిక్ రక్తపోటులో స్వల్ప పెరుగుదల కనిపించింది. వారి హార్ట్ బీట్ కూడా గణనీయంగా తగ్గింది. దీని వల్ల గుండె వేగం కూడా ఆకస్మికంగా తగ్గకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**మూత్ర విసర్జనకి..** లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల సహజ మూత్ర విసర్జనగా పనిచేస్తుంది. అదనపు ద్రవం రూపంలో విషాన్ని, సోడియాన్ని తొలగిస్తుంది. మూత్రవిసర్జన శరీరంలో మంటను తగ్గించడంలో సాయపడుతుంది. 2001లో ఎలుకలపై జరిపిన పరిశోధనలో మూత్రవిసర్జనలు ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా అవయవ నష్టాన్ని నివారిస్తాయి.

**కొలెస్ట్రాల్ దూరం..** లెమన్ గ్రాస్ టీని తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. జర్నల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, లెమన్ గ్రాస్ ఆయిల్, దాని సహజ పదార్థాలు జంతువులలో కొలెస్ట్రాల్‌ని తగ్గించని నిర్ధారించబడింది.

**గుండెకి మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్స్..** లెమన్‌గ్రాస్‌లో క్లోరోజెనిక్ యాసిడ్, ఐసోరియంటిన్, స్వెర్టియాజపోనిన్ వంటి గుండె ఆరోగ్యకరమైన యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్నాయి. ఇవి కరోనరీ ధమనుల లోపల కణాలు పనిచేయకపోవడాన్ని నివారించడంలో సాయపడతాయి. జర్నల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీలో ప్రచురించబడిన ఓ అధ్యయనం ప్రకారం కణాల పునరుత్పత్తిని పెంచడం ద్వారా ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించే సామర్థ్యాన్ని పేర్కొంది. ఇది హృదయనాళ ఆరోగ్యాన్ని పెంచింది. అంతేకాకుండా, లెమన్‌గ్రాస్‌లో ఉండే జెరానియోల్, టర్పెనాయిడ్స్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ని మెరుగ్గా నియంత్రిస్తాయి.

**లెమన్ గ్రాస్ టీ తయారు చేయడం..** ఈ టీ తయారు చేసేందుకు ఓ పాన్‌లో 2 కప్పుల నీటిని పోసి మరిగించండి. ఇప్పుడు లెమన్‌గ్రాస్‌ని కడిగి కట్ చేసి నీటిలో వేసి 3 నుంచి 4 నిమిషాల పాటు మరిగించండి. మంటను ఆపి వడకట్టండి.. రుచికోసం నిమ్మరసం, తేనె యాడ్ చేసుకోవచ్చు. ఇష్టమైతే దాల్చిన పొడికూడా వేసుకోవచ్చు. ఇందులో వేసే ప్రతి ఒక్క పదార్థం ఆరోగ్యానికి మంచి చేసేవే కాబట్టి.. ఇంకేంటి ఆలస్యం.. ఆస్వాదించండి.

# భుజాల నొప్పి



ఈ రోజుల్లో చాలా మంది భుజం నొప్పితో ఇబ్బందిపడుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం, లైఫ్‌స్టైల్ మార్పులు, ఎక్కువగా కూర్చునే పనుల వల్ల ఈ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువైంది. భుజం నొప్పి బాధిస్తుంటే.. ఏ పనీ చేయలేరు, నరకం అనుభవిస్తారు. ఒక్కోసారి చేతులు కూడా పైకి ఎత్తలేరు, చిన్న బరువును కూడా మోయలేరు, కనీసం కంప్యూటర్ ముందు కూర్చుని పని చేయలేని పరిస్థితి వస్తుంది. భుజం నొప్పి కారణంగా చిన్నపనికి కూడా.. పక్కవారి సాయం తీసుకోవాల్సి ఉంటుంది. భుజం నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు అంటున్నారు.

మన శరీరంలోని జాయింట్లలో, భుజం ఎక్కువగా కదులుతుంది. భుజంలో నాలుగు కండరాల గ్రూప్, స్నాయువులు ఉంటాయి. దీన్నే రొటేటర్ కఫ్ అని పిలుస్తారు. రోటేటకర్ కఫ్ చుట్టూ ఇన్ఫ్లమేటన్, ఎముకలలో మార్పులు, నష్టం జరిగినప్పుడు భుజం నొప్పి వచ్చే అవకాశం ఉంది. చేతిని పైకి ఎత్తినప్పుడు, ముందుకు వెనక్కూ కదిపినప్పుడు.. నొప్పి ఎక్కువగా వస్తుంది.

భుజం నొప్పి సర్వ సాధారణ సమస్య అని హైదరాబాద్‌లోని యశోదా హాస్పటల్స్ ఆర్థ్రోస్కోపీ, స్పోర్ట్స్ మెడిసిన్ కన్సల్టెంట్ ఆర్. ఏ. పూర్ణచంద్ర తేజస్వీ అన్నారు. దాదాపు 4% నుంచి 26% జనాభా భుజం నొప్పితో బాధపడుతున్నారని చెప్పారు. భుజం మన శరీరంలోని జాయింట్లలో ఎక్కువగా కదులుతుందని, దీని గాయాలు కూడా ఎక్కువగా ఉంటాయని అన్నారు. భుజం నొప్పిని నిర్లక్ష్యం చేస్తే.. తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు.

కొన్ని భుజంపై తప్పుగా పడుకున్నా నొప్పి వచ్చే అవకాశం ఉందని డా. తేజస్వీ అన్నారు. భూజాలను కదిలించడంలో ఇబ్బంది ఉంటే.. టెన్డోనిటిస్, బ్రూసిటిస్, ఫ్రాక్చర్, ఆర్థరైటిస్, భుజం బ్లేడ్‌లోని నరాలపై ఒత్తిడి వల్ల కావచ్చు. కఫ్ ఇంజ్యూరీ, టార్న్ లిగమెంట్స్, ఎముకలు, జాయింట్ కణజాలం రాపు కారణంగా భుజం నొప్పి వచ్చే అవకాశం ఉంది.

**ఈ సమస్యలకు సిగ్నల్..** భుజం నొప్పికి మొదటి దశలోనే.. చికిత్స తీసుకుంటే మంచిదని మాక్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్స్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అఖిలేష్ యాదవ్ అన్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. భుజాలలో నొప్పి ఆస్టియో ఆర్థరైటిస్ , రోటేటర్ కఫ్ గాయం, రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఇన్ఫ్లమేటరీ జాయింట్ డిసీజ్), బర్సిటిస్ (కీళ్ల వాపు) వంటి వ్యాధులకు సిగ్నల్ అని యాదవ్ వివరించారు. ఇది కాకుండా, గుండెపోటు, సెప్టిక్ ఆర్థరైటిస్, బెణుకులు, టెండినిటిస్, థొరాసిక్ అవుట్‌లెట్ సిండ్రోమ్‌కు భుజం నొప్పి లక్షణం అని అన్నారు.

**ఎలా తగ్గుతుంది..** భుజం నొప్తి తక్కువగా ఉంటే.. భజం నొప్పి తగ్గించడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటించవచ్చని, మయో క్లినిక్ వెల్లడించింది. భజానికి సంబంధించిన వ్యాయామాలు చేస్తే.. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. భుజం కదపలేని స్థితి ఉంటే.. ఏ పనీ చేయకుండా రెస్ట్ తీసుకోవడం మంచిది. రోజుకు రెండు సార్లు 15 నుంచి 20 నిమిషాల పాటు నొప్పి వచ్చే చోట ఐస్ ప్యాక్ పెడితే.. కొంత రిలీఫ్ ఉంటుంది.

# షుగర్ పేషెంట్స్ పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి



ఈ రోజుల్లో డయాబెటిస్ సమస్యతో చాలా మంది బాధపడుతున్నారు. లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, జన్యుపర కరణాల వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ఎదుర్కొంటున్న ఛాలెంజ్‌లో డయాబెటిస్ ఒకటి. మన దేశంలో 20 -70 ఏళ్ల వయసు గల జనాభాలో 8.7% మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. దాదాపు ప్రతి ఇంట్లో ఒక షుగర్ పెషెంట్ ఉంటున్నారు. అయినప్పటికీ ఈ వ్యాధిపై చాలా మంది అవగాహన కొరవడింది. డయాబెటిస్ గురించి ప్రజల్లో ఎన్నో అపోహాలు ఉన్నాయి. షుగర్ పేషెంట్స్ అనుమానాల్లో కూరుకుపోతూ .. అయోమయంలో పడిపోతున్నారు.

**అపోహలు వద్దు..**

ఈ రోజుల్లో డయాబెటిస్ పెద్ద సమస్యగా మారిందని ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. డయాబెటిస్ ట్రీట్మెంట్, వాటి లక్షణాలు.. లైఫ్‌స్టైల్ గురించి ఇప్పటికీ అనేక అపోహలు ఉన్నాయని అన్నారు. ఈ అపోహల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.

**షుగర్ పేషెంట్స్ కార్బ్స్ తినకూడదు:** షుగర్ పేషెంట్స్ కార్బోహైడ్రేట్లు తినకూడదని ఎవరైనా చెబితే అది నమ్మవద్దని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అంటున్నారు. పిండి పదార్థాలు డయాబెటిక్ పేషెంట్స్ శత్రువ కాదని, శరీరానికి కొంత మొత్తంలో కార్బోహైడ్రేట్లు అవసరమని అన్నారు. డయాబెటిస్ ఉంటే.. కార్బ్స్ ఎంత పరిమాణంలో, ఏ సమయంలో తినాలో జాగ్రత్తగా మానిటర్ చేసుకోవాలని లవ్‌నీత్ సూచించారు.

**ఆర్టిఫిషియల్ స్వీటెనర్ డయాబెటిస్ ఉన్నవారికి మంచిది:** ఆర్టిఫిషియల్ స్వీటెనర్‌లు ఇన్సులిన్ విడుదలను ఇంకా తగ్గిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. షుగర్ ఫ్రీ అని లేబుల్ మీద ఉంటే.. అది హెల్తీ అని ఫీల్ అవకూడదని లవ్‌నీత్ బాత్రా అంటున్నారు. ఆర్టిఫిషియల్ స్వీటెనర్‌లో కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్స్, క్యాలరీలు ఎక్కువగానే ఉంటాయని అంటున్నారు. అవి షుగర్ పేషంట్స్‌కు బెస్ట్ ఆప్షన్ కాదని చెబుతున్నారు.

**డయాబెటిస్‌తో జీవితాంతం పోరాడాలి:** ఒకసారి డయాబెటిస్ వస్తే.. జీవితాంతం ఈ సమస్యతో బతకాలని అనుకుంటే తప్పే అని నిపుణులు అంటున్నారు. కొన్ని అంశాలను నియంత్రించడం ద్వారా దీనిని సరిదిద్దవచ్చని చెబుతున్నారు. Webmd ప్రకారం, టైప్ 2 డయాబెటిస్‌కు చికిత్స లేనప్పటికీ, కొంతమందికి దానిని రివర్స్ చేయడం సాధ్యమైందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆహార మార్పులు, బరువు తగ్గడం, వ్యాయామం ద్వారా మందులు లేకుండానే.. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంచుకోవచ్చని అంటున్నారు.

**షుగర్ పేషెంట్స్ ఫ్యాట్ ఎంతైనా తీసుకోవచ్చు..** టైప్ 2 డయాబెటిస్ ఉన్న వారు బరువు మెయిన్‌టేన్ చేయడం చాలా కష్టం. వారు బరువు పెరగాలంటే.. కాలసినంత ఫ్యాట్ తీసుకోవచ్చని అనుకుంటారు. ఇది పూర్తిగా తప్పని పోషకాహార నిపుణులు అంటున్నారు. షుగర్ పేషంట్స్‌కు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక కొవ్వు పదార్థాలు తినడం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల గుండె పోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**మెడిసిన్ తీసుకుంటే, స్వీట్స్ తిన్నా ఏమీ కాదు:** డయాబెటిస్ పేషెంట్స్ చక్కెర తీసుకోవడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు. మెడిసిన్ తీసుకున్నా ఇది అప్లై అవుతుందని అంటున్నారు. షుగర్ పేషెంట్స్ పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని, వీటితోపాటు మందులు తీసుకోవడం చాలా ముఖ్యమని అంటున్నారు.

# ఇంట్లోనే ప్రొటీన్ పౌడర్ తయారుచేసుకోవచ్చు



ప్రొటీన్లు మన శరీరానికి ఎంతో అవసరం. ఎముకలు, కండరాలు, కీళ్లను బలోపేతం చేయడానికి ప్రొటీన్లు అవసరం. ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారికి ప్రొటిన్ ప్రాముఖ్యతను కచ్చితంగా తెలుసుకోవాలి. వ్యాయామం తర్వాత కండరాలను సరిచేయడానికి, శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి తీసుకురావడానికి ప్రొటీన్ షేక్స్, ప్రొటిన్ - రిచ్ ఆహార పదార్థాలను తీసుకోవాలి. జిమ్ చేసే వారిలో చాలా మంది వర్కవుట్ పూర్తైన తర్వాత అయిన ప్రొటిన్ పౌడర్ వాడటం తరచుగా చూస్తుంటాం. మార్కెట్‌లో ఎన్నో రకాల ప్రొటిన్ పౌడర్‌లు ఉంటాయి. ఈ పౌడర్లలో కొన్ని కల్తీవి కూడా ఉంటాయి. ఇవి తీసుకుంటే.. మీ ఆరోగ్యం నాశనమయ్యే ప్రమాదం ఉంది.

ఇంట్లోనే, మనకు ఈజీగా దొరికే పదార్థాలతో ప్రొటిన్ పౌడర్ చేసుకోవచ్చని ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిఋరాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ అన్నారు. వేయించిన శనగలతో తయారు చేసిన సత్తు పిండి.. ప్రొటిన్ పౌడర్‌కు ప్రత్యామ్నాయం అని అన్నారు. సత్తు పిండిలో ప్రొటిన్ పుష్కలంగా ఉంటుందని, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెప్పారు.

వర్కవుట్ సమయంలో కండరాల కణజాలం దెబ్బతింటుందని, వాటిని రిపేర్ చేయడం చాలా ముఖ్యమని శిఖా అగర్వాల్ అన్నారు. వ్యాయామం తర్వాత చాలా శక్తి ఖర్చవుతుంది, దీని వల్ల అలసటగా ఉంటుంది. జిమ్ తర్వాత కండరాల రిపేర్ చేయడానికి, రికవరీ, బరువు తగ్గడానికి ప్రొటిన్ చాలా ముఖ్యం.

**సత్తు డ్రింక్ ఎలా తయారు చేయాలి..?** ఒక గ్లాసు నీళ్లు, 3,4 టేబుల్ స్పూన్ల సత్తు పొడి, నల్ల ఉప్పు, 1 స్పూన్ జీలకర్ర పొడి, కొంచెం నిమ్మరసం తీసుకోవాలి. ఒక పాత్రలో సత్తుపిండి, జీలక్రర పొడి వేసి గోరువెచ్చని నీరు పోసి బాగా కలపాలి. ఆ తర్వాత నిమ్మరసం వేయాలి. రుచికి తగినంత ఉప్పు వేసుకోవాలి. ఆ తర్వాత సత్తు డ్రింక్ ఎంజాయ్ చేయండి.

**జీర్ణవ్యవస్థకు మంచిది..** సత్తు పిండిలో కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సత్తు పిండి కడుపు, పేగులను శుభ్రం చేస్తుంది. పేగుల నుంచి వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. సత్తు డ్రింక్ తాగితే.. మలబద్ధకం సమస్య దూరమవుతుంది.

**గుండెకు మంచిది..** సత్తులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడేవారికి సత్తు మంచిది. సత్తులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్ చేస్తుంది, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**జీవక్రియ మెరుగుపడుతుంది..** సత్తు డ్రింక్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. సత్తు డ్రింక్ రోజూ తాగితే బరువు తగ్గుతారు. మీరు జిమ్‌కు వెళ్లకపోయినా.. సత్తు డ్రింక్ తాగితే మంచిది.

# బరువు తగ్గడంలో నెగెటివ్ కేలరీ ఫుడ్ పాత్ర ఎంత? అపోహలు, వాస్తవాలు



బరువు తగ్గాలన్నా, బరువు పెరగాలన్నా ఎన్ని కేలరీలు తీసుకుంటున్నాం.. రోజులో ఎన్ని సార్లు తింటున్నామనేది పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కేలరీలు ఆహారంలో లేదా మీ శరీరంలోని కణజాలాలలో నిల్వ చేయబడిన శక్తి యొక్క కొలత.

బరువు తగ్గాలనుకునే వారు తక్కువ కేలరీలు తినాలని, శారీరక శ్రమ చేయాలని తద్వార కేలరీలు కరుగుతాయని ప్రతి ఒక్కరూ చెబుతుంటారు. అయితే బరువు పెరగాలన్నా, తగ్గాలన్నా.. డైట్ పాటించడం చాలా ముఖ్యం. అయితే కొన్ని ఆహార పదార్థాలు బరువు తగ్గడంలో చాలా ప్రాచుర్యం పొందాయి. వాటినే నెగటివ్ కేలరీలు అని అంటుంటారు. అంటే వాటిని తింటే కేలరీలు పెరగాల్సింది పోయి తగ్గుతాయని చెబుతారు.

ఆహారం మీ శరీరానికి అనేక రకాల పోషకాలను అందిస్తుంది. ఇందులో పిండి పదార్థాలు, కొవ్వులు మరియు ప్రోటీన్లు కేలరీల రూపంలో శక్తిని విడుదల చేస్తాయి. మీరు తినే ఏదైనా ఆహారాన్ని జీర్ణం చేయడానికి మరియు ప్రాసెస్ చేయడానికి మీ శరీరం శక్తిని ఖర్చు చేయాలి. ఆహారం ఆధారంగా అవసరమైన శక్తి పరిమాణం మారుతుంది. నెగటివ్-కేలరీ ఫుడ్ అంటే అందులో జీరో కేలరీలు ఉంటాయని కాదు. ఆ పదార్థాలు తింటే అందులో ఉండే కేలరీల కంటే... అవి జీర్ణం అయ్యేందుకు, ప్రాసెస్ చేసేందుకు ఎక్కువ కేలరీలు ఖర్చు అవుతాయని అర్థం. అలాంటి ఆహారాలు తినడం ద్వారా బరువు తగ్గవచ్చు.

నెగటివ్ కేలరీ ఆహారాలు

క్యారెట్లు: కప్పుకు 52 కేలరీలు (130 గ్రాములు), 88% నీరు

పాలకూర: కప్పుకు 5 కేలరీలు (35 గ్రాములు), 95% నీరు

బ్రోకలీ: కప్పుకు 31 కేలరీలు (90 గ్రాములు), 89% నీరు

ద్రాక్షపండు: కప్పుకు 69 కేలరీలు (230 గ్రాములు), 92% నీరు

టొమాటోలు: కప్పుకు 32 కేలరీలు (180 గ్రాములు), 94% నీరు

దోసకాయలు: కప్పుకు 8 కేలరీలు (50 గ్రాములు), 95% నీరు

పుచ్చకాయ: కప్పుకు 46 కేలరీలు (150 గ్రాములు), 91% నీరు

యాపిల్స్: కప్పుకు 53 కేలరీలు (110 గ్రాములు), 86% నీరు

నిమ్మకాయలు, క్యాబేజీలు, బెర్రీలు లేదా గుమ్మడికాయ వంటి ఇతర పండ్లు మరియు కూరగాయలను సాధారణంగా నెగటివ్ కేలరీ ఫుడ్ జాబితాలో చేర్చుతారు. ఈ ఆహారాలలో ప్రతి ఒక్కటి కేలరీలను కలిగి ఉన్నందున, ఈ ఆహారాన్ని ప్రాసెస్ చేయడానికి మీ శరీరం ఆహారాలలో ఉన్నదానికంటే ఎక్కువ కేలరీలను ఉపయోగిస్తుందా లేదా అనేది ప్రశ్న.

అసలు నెగటవ్ క్యాలరీ ఆహారాలు లేవు!!

ఈ ఆహారాలలో చాలా వరకు పోషకాలు ఉన్నాయనేది నిజమే అయినప్పటికీ, వాటిలో ఏదీ నెగటివ్ క్యాలరీలు ఉండే అవకాశం లేదు. వాటిలో ప్రతి ఒక్కటి కేలరీలను కలిగి ఉంటాయి. అవి అందించే దానికంటే తినడానికి, జీర్ణించుకోవడానికి మరియు ప్రాసెస్ చేయడానికి ఎక్కువ శక్తి అవసరమనే భావనకు మద్దతు ఇవ్వడానికి ఎటువంటి ఆధారాలు లేవు.

నమలడం సమయంలో ఖర్చు చేసే శక్తి ఆహారం ప్రతికూల క్యాలరీలకు దోహదం చేస్తుందా అని కొందరు ఆశ్చర్యపోతారు. చూయింగ్ గమ్ మీ శరీరం ఉపయోగించే శక్తిని గంటకు 11 కేలరీలు పెంచుతుందని పరిమిత పరిశోధనలో తేలింది. అందువల్ల క్యారెట్, దోసకాయ, పుచ్చకాయ, ఆపిల్ లేదా ఇతర ఆహారాలను నమలడం ద్వారా మీరు ఉపయోగించే శక్తి పరిమాణం చాలా స్వల్పమైనది. సాపేక్షంగా ముఖ్యమైనది కాదు.

ఆహర పదార్థాలను ప్రాసెస్ చేయడానికి మీ శరీరం కేలరీలను ఉపయోగిస్తుందనేది నిజమే అయినప్పటికీ, వినియోగించే కేలరీల సంఖ్య ఆహారాలు అందించే కేలరీల కంటే తక్కువగా ఉంటుంది.

వాస్తవానికి, ఆహారాన్ని ప్రాసెస్ చేయడానికి మీ శరీరం ఉపయోగించే శక్తి మొత్తం సాధారణంగా మీరు తినే కేలరీల శాతంగా వర్ణించబడుతుంది. పిండి పదార్థాలు, కొవ్వులు మరియు ప్రోటీన్ల కోసం విడిగా అంచనా వేయబడుతుంది.

ఉదాహరణకు, ఆహారాన్ని ప్రాసెస్ చేయడానికి ఉపయోగించే శక్తి కార్బోహైడ్రేట్ల కోసం ఆహారం కలిగి ఉన్న కేలరీలలో 5-10%, కొవ్వు కోసం 0-5% మరియు ప్రోటీన్ (1) కోసం 20-30%.

నెగటివ్ క్యాలరీ ఆహారాలు ప్రధానంగా నీరు మరియు పిండి పదార్థాలు, చాలా తక్కువ కొవ్వు లేదా ప్రోటీన్‌తో కూడి ఉంటాయి.

ఈ ఆహారాలను జీర్ణం చేయడానికి ఉపయోగించే శక్తి ఇతర కార్బ్-ఆధారిత ఆహారాల కంటే చాలా ఎక్కువగా ఉంటుంది.

జీరో క్యాలరీ పదార్థాల గురించి నెగటివ్ క్యాలరీ ఆహారాల మాదిరిగానే, సున్నా-క్యాలరీ పదార్థాలు చల్లటి నీరు వంటివి తరచుగా జీవక్రియను పెంచుతాయి. కొన్ని పరిశోధనలు చల్లటి నీరు తాగిన తర్వాత స్వల్ప కాలానికి జీవక్రియలో చిన్న పెరుగుదలకు మద్దతు ఇస్తాయి.

నమలడం మాదిరిగానే, చల్లటి నీటిని తాగడం వల్ల కొన్ని కేలరీలు ఖర్చవుతాయి. అయినప్పటికీ, ఇటువంటి చిన్న ప్రభావాలు మీ శరీరం బర్న్ చేసే కేలరీలను గణనీయంగా పెంచవు. పోషకాలు అధికంగా మరియు తక్కువ కేలరీల ఆహారాలు పుష్కలంగా ఉన్నాయి.

నెగటివ్ కేలరీల ఆహారాలు బహుశా ఉనికిలో లేనప్పటికీ, సాధారణంగా నెగటివ్ క్యాలరీలుగా ప్రచారం చేయబడిన అనేక ఆహారాలు ఇప్పటికీ చాలా పోషకమైనవి.

నెగటివ్ కేలరీ ఆహార పదార్థాల్లో తక్కువ క్యాలరీలు ఉండటంతో పాటు ఎక్కువగా నీరు ఉంటుంది. ఇవి మీరు ఎక్కువగా తినడాన్ని నిరోధిస్తాయి.

# బెస్ట్ హాస్పిటల్ అవార్డు మరింత బాధ్యత పెంచింది




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకోవడం తమ బాధ్యతను మరింత పెంచిందని సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా.బీహెచ్. పి.ఎస్. వీర్రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక నాగమల్లి తోట జంక్షన్ లోని ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ 76 వ స్వాతంత్ర్య దినోత్సవము సందర్భముగా జరిగిన వేడుకల్లో " సూర్య గ్లోబల్ హాస్పిటల్ " కి తాము అందిస్తున్న సేవలకు గాను "అత్యుత్తమ ప్రతిభా పురస్కారం" అందుకోవటం ఎంతో ఆనందంగా వుందని తెలిపారు. భవిష్యత్లో అనేక విధాలుగా వైద్య సేవలు అందించటానికి ఎంతో తోడ్పాటు ఇస్తుందని తెలియజేసారు. ఈ సందర్భంగా అవార్డును అందజేసిన రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. తమ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వానికి అందుకు సహకరించిన వైద్యబృందమునకు మరియు హాస్పిటల్ సిబ్బందికి " సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా.వీర్రాజు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.ఈ అవార్డు తమ యొక్క బాధ్యతను పెంచుతుందని భవిష్యత్ కార్యాచరణకు , ప్రజలకు మరిన్ని సేవలు అందించటానికి , ఒక చుక్కాని లాంటిదని తెలియజేసారు.అంకుటిత దీక్షతో వైద్య సేవలు అందించే నిపుణులైన వైద్యులను కలిగి ఉండడం,నాణ్యమైన సేవలు అందించే సిబ్బందిని కలిగి ఉండడం తమ విజయానికి ప్రధాన కారణాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అని తేడా లేకుండా , ధనిక , పేద అని తేడా లేకుండా ఆరోగ్యశ్రీ మరియు అన్ని ప్రైవేట్ హెల్త్ ఇన్స్యూరెన్సు మరియు ఆంధ్రప్రదేశ్లోని ప్రతీ కార్మికునికి ఆత్యాధునిక వైద్యం ఈఎస్ఐ పథకం ద్వారా అందిస్తూ,తమ వంతు సేవలు ప్రజలందరికి అందజేస్తామని సభా ముఖంగా డా. వీర్రాజు తెలియజేసారు. ఎన్నో వేలమందిని కేన్సర్ బారినుండి కాపాడిగలిగామని , ఎటువంటి వైద్య సేవలు అవసరం అయిన , అందించటానికి తాము 24 వైద్య సేవలు అందించేందుకు గంటలపాటు సిద్ధముగా వుంటామని సూర్య గ్లోబల్ హాస్పిటల్ ఛైర్మన్ డా. వీర్రాజు తెలియజేసారు.కార్యక్రమంలో హాస్పిటల్ ఏవో తిరుపతి రావు, మేనేజర్ వర్మ, మార్కెటింగ్ మేనేజర్ అశోక్, పిఆర్వోలు బాలాజీ,శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల పురోగతిపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు, అమృత్ సరోవర్, భవనాల నిర్మాణం, ఓటీస్, జాతీయ ఉపాధి హామీ పనులు, రీసర్వే, జల జీవన్ మిషన్, భూ సేకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఇంటినిర్మాణం చేసుకొనే లబ్ధిదారులకు యిచ్చే సబ్సిడీ, అందిస్తున్న సిమెంట్, ఐరన్, యితర సరుకులు వివరాలు తెలియజేస్తూ ప్రతివారం అవగాహన సదస్సులు నిర్వహించి, లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఆన్లైన్ లో పనులపురోగతి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. స్వంత స్థలాలు గల లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారురీ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని, ప్రతిరోజు రీసర్వేలో జరుగుచున్న పురోగతిని తెలియజేయాలన్నారు.వాలంటీర్స్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమ్మఒడి, వాహనమిత్ర, కాపునేస్తం, తదితర పథకాలు పై లబ్ధిదారులతో డాక్యుమెంటరీ వీడియో తీసిపంపించాలన్నారు.రానున్న అయిదు రోజులలో ప్లాంటేషన్ పనులు పూర్తిచేయాలని, గడువు తరువాత నాటిన మొక్కలు చనిపోతే ఆ డబ్బులు అధికారుల జీతాలునుండి రికవరీ చేస్తామని తెలిపారు. గ్రామాలలో జరుగుచున్న సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, గ్రామ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణపనుల పురోగతి సమీక్షించి పనులు వేగవంతం చేయాలని, అధికారులు నిర్మాణపనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈ ఈ ప్రభాకర్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.వి.జి.కృష్ణాజీ, జిల్లా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జె.శాంతీశ్వరరావు, జిల్లా పంచాయితి అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ మేనేజ్మెంట్ కోర్సులలో ప్రవేశాలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తిరుపతి కేంద్రంగా భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలచే సంయుక్తంగా నిర్వహించబడుతున్న 'స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రిషయన్' సంస్థలో 2022-23 విద్యా సంవత్సరానికిగాను వివిధ హోటల్ మేనేజ్మెంట్ కోర్సులకు ప్రవేశాలు జరుగుచున్నవని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్. నారాయణరావు తెలిపారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, అగ్రికల్చర్కు ఏమాత్రం తక్కువ కాకుండా హోటల్ మేనేజ్మెంట్ కోర్సులతో అద్భుతమైన జీవితంతోపాటు ఐదంకెల వేతనంతో కూడా ఉపాధి అవకాశాలు లభిస్తున్నట్టు చెప్పారు. బాలబాలికలకు వేరువేరుగా వసతి సదుపాయం, బ్యాంకు లోను, రవాణా సదుపాయం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. దరఖాస్తులతోపాటు సందేహాల నివృత్తి కోసం 9700440604 (అడ్మిషన్స్ కోఆర్డినేటర్ శివరామకృష్ణ), 97007 34601(ఆఫీసు) నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

అందిస్తున్న కోర్సుల వివరాలు..

బీఎస్సీ (హాస్పిటాలిటీ, హోటల్ అడ్మినిస్ట్రేషన్) మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులకు ఇంటర్లో 45 శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులని అడ్మిషన్స్ కోఆర్డినేటర్ కె.శివరామకృష్ణ అన్నారు. ఈ కోర్సులో రెండున్న సంవత్సరాలపాటు ఫుడ్ అండ్ బ్రెవరేజెస్ ప్రొడక్షన్, సర్వీస్, ఫ్రంట్ ఆఫీస్, హౌస్ కీపింగ్ వంటి విభాగాల్లో పూర్తిస్థాయిలో విద్యాభ్యాసం అందించి 6నెలలపాటు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్లో ప్రాక్టికల్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.క్రాఫ్ట్ కోర్సు ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పెటిసరీ కోర్సుకు టెన్త్ ఉత్తీర్ణులై 25 ఏళ్లలోపు వయస్సు కలిగినవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వయో నిబంధనల్లో సడపలింపు ఉంటుందన్నారు. ఈ కోర్సులో ఒక ఏడాదిపాటు దేశ విదేశాల వంటకములు నేర్పించి, 6 నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ ప్రాక్టికల్ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ కోర్సు ఇన్ ఫుడ్ అండ్ బెవరేజ్ సర్వీస్ కోర్సుకు టెన్త్ ఉత్తీర్ణులై 25 ఏళ్లలోపువారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఎస్టీ, ఎస్టీవారికి 3ఏళ్లపాటు వయో సడలింపు ఉంటుందన్నారు. ఈ కోర్సులో ఐదు నెలలపాటు రెస్టారెంట్, బార్ సర్వీస్ నేర్పించి ఒక నెలరోజులు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందని ఆ సంస్థ అడ్మిషన్స్ కోఆర్డినేటర్ కె.శివరామకృష్ణ వెల్లడించినట్లు తెలిపారు .

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మన్యం జిల్లా సుందరయ్య భవనంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం ఆ సంఘ నాయకులు హరినాథ్ అధ్యక్షతన జరిగింది ,ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై మన్మధరావు, జి సన్యాసి ,రెడ్డి వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామంలో వ్యవసాయ కార్మికులకు గ్రామ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ ఉపాధి పనులు కల్పిస్తూ సేవ చేస్తున్నారు కానీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రం జీతాలు పెంచడం లేదు ఉద్యోగ భద్రత లేదు బదిలీలు లేవు రిటైర్మెంట్ బెనిఫిట్ లేదు ఈఎస్ఐ పిఎఫ్ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు ఏ విధంగా చూసినా ఫీల్డ్ అసిస్టెంట్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయమే చేశాయి తప్ప న్యాయం చేయలేదని అన్నారు కావున ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కారం చేయాలని ఆగస్టు 25వ తేదీన పాత బస్టాండ్ నుండి ర్యాలీ కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరుగు నిరసన ధర్నా కార్యక్రమాన్ని జిల్లాలో ఉన్న 15 మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నాగరాజు దుర్గారావు సన్యాసప్పుడు రాధా రాజు ఫీల్డ్ అసిస్టెంట్ లు అందరూ పాల్గొన్నారు.

# టంగుటూరి ప్రకాశం జీవితం ఆదర్శం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశంను ఆదర్శంగా తీసుకావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించిన టంగుటూరి ప్రకాశం సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి అన్నారు. కృషి, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో న్యాయవాది వృత్తిని ప్రారంభించి, అచిర కాలంలోనే మంచి పేరు సంపాదించి చిన్న వయస్సులోనే రాజమహేంద్ర వరానికి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని సంపాదన అంతా ఖర్చుచేశారని, 1942లో మూడేళ్ల కఠిన కారాగారవాస శిక్షను అనుభవించారని, సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ఆంగ్లేయుల తుపాకులకు గుండె ఎదురొడ్డి "ఆంధ్ర కేసరి " గా పేరు పొందారన్నారు. 1946లో మద్రాసు ప్రెసిడెన్సీ కి జరిగిన ఎన్నికలలో ప్రకాశం ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు , పొట్టి శ్రీ రాములు ఆత్మార్పణం తరువాత 1953 అక్టోబర్ లో యేర్పడిన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రకాశం పంతులు మొదటి ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. ఆయన రాష్ట్ర అభివృద్ధి కి , అణగారిన వర్గాల అభివృద్ధి కి కృషి చేశారని తెలిపారు. దేశం కొరకు , రాష్ట్రం కొరకు , ప్రజల అభివృద్ధి కి జీవితాన్ని త్యాగం చేసిన వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. సామాజిక దృక్పథంతో బడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని చెప్పారు. న్యాయవాదిగా, నటులుగా, రాజకీయ నాయకులుగా, పాత్రికేయులుగా, స్వాతంత్రోద్యమ కర్తగా విభిన్న రంగాల్లో విశేష కృషి చేసిన టంగుటూరిని స్ఫూర్తిగా తీసుకుని ఆయన మార్గంలో నడవాలని, సమాజ హితం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, , జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ కార్యాలయం పాలనాధికారి ఆర్.ఉమామహేశ్వర రావు, సిబ్బంది సునీత, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆంధ్రకేసరి టంగుటూరి

**విజయనగరం:** న్యాయవాదిగా... రచయితగా.. రాజకీయ వేత్తగా సమాజానికి ఎనలేని సేవలందించిన ఘనుడు.. ధైర్యశాలి.. ప్రజ్ఞాశాలి టంగుటూరి ప్రకాశం పంతులు అని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి కొనియాడారు. ఆయన చూపిన ప్రతిభా పాటవాలు, ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆయన నిర్వర్తించిన కర్తవ్యాలు.. తీసుకున్న నిర్ణయాలు మనందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ సూర్యకుమారి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో విద్యార్థి నాయకుడిగా ధీరోదాత్తమైన పాత్ర పోషించారని కొనియాడారు. సైమన్ కమిషన్ పర్యటనకు వ్యతిరేకంగా చేపట్టిన ఊరేగింపునకు నాయకత్వం వహించి ఆయన చూపిన ధైర్య సహసాలు... దానికి గాను ఆంధ్రకేసరిగా కీర్తి గడించిన విషయం మనందరికీ తెలిసినదే అని పేర్కొన్నారు. తను రచించిన పుస్తకం ది జర్నీ ఆఫ్ మై లైఫ్ (ఆత్మకథ) అతని బహుముఖ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇంత కీర్తికలిగిన వ్యక్తి కాబట్టే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రకాశం పంతులు జీవిత చరిత్రను దేశం నలుమూలలా చాటి చెప్పారని గుర్తు చేశారు.

కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, చీపురుపల్లి ఆర్డీవో అప్పారావు, వ్యవసాయ శాఖ జేడీ రామారావు, వయోజన విద్యా శాఖ డీడీ సుగుణాకర్ రావు, డీఆర్డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి, మత్స్యశాఖ డీడీ నిర్మలా కుమారి, సర్వే శాఖ ఏడీ త్రివిక్రమరావు, కలెక్టరేట్ ఏవో దేవ్ ప్రసాద్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొని ప్రకాశం పంతులుకు ఘన నివాళులర్పించారు.

## నాటు సారా నిల్వలు మరియు తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి. విద్యా సాగర్ , వారి ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్ వారి పర్యవేక్షణలో జియ్యమ్మవలస మండలం చిన మేరంగి గ్రామంలో పోలీసుల సెబ్ అధికారులు కలిసి సంయుక్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టి నాటు సారా తయారీ కేంద్రాలుపై దాడులు చేసి 4000 లీటర్ల బెల్లం ఊటలు, 527 లీటర్ల నాటు సారా,25 కేజీల పంచదార,10 కేజీల అమ్మోనియా నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్స్ ఎల్.ఉపేంద్ర, కే. సతీష్,చినమేరంగి, జియ్యమ్మవలస పోలీస్ యస్ఐలు కళాధర్, అనీష్, సెబ్ యస్ఐలు రాజశేఖర్,రవిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హుల ఇంటికే సంక్షేమ పథకాలను చేరవేస్తున్న ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గడప గడపనా ప్రజలను కోరుతూ వారి వద్దనుంచి పెద్ద యెత్తున దీవెనలు స్వీకరిస్తున్న , ఎమ్మెల్యే అలజంగి జోగారావు.పార్వతీపురం అర్బన్: పార్వతిపురం పురపాలక సంఘం, కొత్తవలస 4వ సచివాలయం, 9వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో ప్రధాన రహదారి వీధులు, విజయరామరాజు కాలనీ, నిర్మల కాలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి జగన్ వైసీపీ ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో చేసిన సహాయాన్ని మరొకసారి తెలియ చేస్తూ, అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వీధులలో గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరి గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే కి ప్రజలు ఘనంగా స్వాగతం పలకగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నిండు మనసుతో ఆశీర్వదించి మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, వైస్ చైర్ పర్సన్ కే రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు పొట్నూరు జయంతి, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి

**శ్రీకాకుళం :** స్థానిక ప్రజారవాణా డిపో మేనేజర్లను ఈ రోజు వారి కార్యాలయంలో కలిసి క్రింది రూట్లలో బస్సులు తిప్పి ప్రజలకు సౌకర్యం కల్పించాలని వినతిపత్రాలిచ్చారు. రెండవ డిపో మేనేజర్ ను కలిసి పాతబస్టాండ్ నుండి రామలక్ష్మణ జంక్షన్ మీదుగా నరసన్నపేటకు వెళ్ళి వచ్చే బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు ,వ్యాపార వాణిజ్యవేత్తలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. డిపో మేనేజర్ స్పందిస్తూ బస్సులు ఆ రూటులో నడపడానికి తమకు ఎటువంటి ఇబ్బందులు లేవని ట్రాఫిక్ డి యస్ పి గారి అభ్యంతరం వలన మాత్రమే ఆ రూటులో బస్సులు నిలుపుదల చేశామని తెలిపారు. వారు అనుమతి ఇస్తే ఇప్పుడైనా మేము సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే ఒకటవ డిపో అసిస్టెంట్ మేనేజర్ ను కలసి ఒక వినతి పత్రం ఇస్తూ శ్రీకాకుళం నుండి పొందూరు వయా కావలి వాల్తేరు మీదుగా సంతకవిటి అలాగే సంతకవిటి వాల్తేరు, కావలి మీదుగా పొందూరు రోడ్డు బాగుందని ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయన స్పందిస్తూ రూటు సర్వే చేస్తామని అనుకూలంగా ఉంటే తప్పకుండా బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. పై రూటులో సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు, ప్రజలకు,ఇటు పొందూరు వెళ్ళటానికి అలాగే అటు సంతకవిటి మండల కార్యాలయాలకు చేరుకోవటానికి మంచి సదుపాయం జరుగుతుందని రాజేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల కార్యదర్శి యమ్ సింహాచలం, సుందరరావులు పాల్గొన్నారు.

# గడప గడపకూ మన ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** అర్హత ఉంటే చాలు నేరుగా అర్హుల ఇంటికే సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు శాసనసభ్యులు అలజంగి జోగారావు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పార్వతీపురం పురపాలక సంఘం, కొత్తవలస 4వ సచివాలయం పరిధిలో 9వ వార్డు విజయరామరాజు కాలనీ మరియు నిర్మల కాలనీలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అలజంగి జోగారావు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి వై.యఎస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో చేసిన సహాయాన్ని తెలియ చేస్తూ కరపత్రాలు అందజేశారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు ఆదేశించారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను చేరవేస్తూ అవినీతి రహిత ప్రజారంజక పాలనను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు శాసనసభ్యులకు ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్ పర్సన్ కే రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ వి. శంకర్రావు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు పొట్నూరు జయంతి, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 95 వ సారి రక్త దానం చేసిన బోటు రామకృష్ణ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ యువత రక్తదానం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని పిలుపునిచ్చారు. నేడు పార్వతీపురం పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న శివ సత్యనారాయణ విద్యార్థికి ఆదుకున్నారు. మన్యం జిల్లాలో ఉన్న యువత రక్తదానం చేయాలని కోరుకున్నారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలు ఆహారం పట్ల శ్రద్ధ వహించి, ప్రాచీన సాంప్రదాయ వంటలు ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, పోషకాహారంతోఉన్న పిండివంటలు మాత్రమే ఇవ్వాలని, ఫాస్ట్ ఫుడ్లు తదితర హానికర పదార్థాలుకు దూరంగా ఉండాలని కోరుకున్నారు. ఈ రక్త దాన కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఎన్.చంద్ర రావు పాల్గొన్నారు.

# నాడు నేడు పనుల్లో అలసత్వం చేయరాదు



**విజయనగరం:** నాడు నేడు ఫేజ్ -2 పనుల్లో అలసత్వం చేయరాదని జిల్లా సమగ్రశిక్షా పథక అధికారి డా. వేమలి స్వామినాయుడు అన్నారు. మంగళవారం దత్తిరాజేరు మండలంలో దత్తి, రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న రెండో విడుత నాడు నేడు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు రెండో విడుతలో భాగంగా జిల్లాలో మొత్తం 733 పాఠశాలలకు అభివృద్ధికి ఎంపిక కాగా అందులో మొత్తం 1110 అధనపు తరగతి గదులు నిర్మాణం కానున్నాయి. అంతేకాకుండా ఎంపిక కాబడ్డ ప్రతి పాఠశాలలో 9 రకాల కాంపోనెంట్స్ తో అభివృద్ధికి నోచుకున్నాయని తెలిపారు. దత్తి, రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కూడా రెండో విడుతలో అవకాశం వచిందని తెలిపారు. కావున పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ప్రతి విషయన్ని పాఠశాలకు చెందిన పేరెంట్ కమిటితో చర్చించిన తరువాత అంశాలన్నీ తీర్మానంలో రాసుకుని వాటిని అమలు చేయాలన్నారు. అలాగే ప్రతి విషయంను సంబదింత ఫీల్డ్ ఇంజనీర్ తో చర్చించి పనులు వేగవంతం అయ్యేలా చూడాలని హెచ్ఎంలకు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కార్యాలయంలో ఉన్న నాడు నేడు కమాండ్ కంట్రోల్ వారికి దృష్టికి తీసుకురావాలని వివరించారు. ఈ సందర్భంగా నాడు నేడు పనుల్లో నాణ్యతను ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలలో విద్యార్థులను కలిసి మాట్లాడారు. వారిలో ఉండే నైపుణ్యాన్ని పరిశీలిచారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని అన్నారు. బోదన చేసే సమయంలో విద్యార్థుల సంగ్రహణ శక్తిని ఉపాధ్యాయులు పరిశీలిస్తుండాలని అన్నారు. చదువులో వెనుకబడి ఉన్న వారిని గ్రహించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఇందులో భాగంగా విద్యార్థులకు జగన్న విద్యాకానుక, మధ్యాహ్నబోజన పథకం వంటి వసతులతో పాటు నాడు నేడు తో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కష్టపడి చదవాలని పాఠశాలల విద్యార్థులకు సూచించారు. నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. అంతేకాకుండా క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులను ఉద్దేశించి ఎపిసి అన్నారు. అననతరం పాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా మద్యహ్న భోజనాన్ని ఎపిసి పరిశీలించి రుచి చూసారు. అంతకు ముందు కిచెన్ లో ఉన్న సరుకులు, కోడి గ్రుడ్లను పరిశీలిచారు. కిచెన్ షెడ్ ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు.

# తూర్పు తిరుమలలో ఘనంగా ఏకాహం



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వేంచేసి ఉన్న తూర్పు తిరుమల శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఉదయం గం 5:45 లకు ఏకాహం కార్యక్రమం పూర్తయినట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ మల్లిడి గంగారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గం 5:45 లకు ప్రారంభమైన ఈ భజన కార్యక్రమం నిరవధికంగా 24 గంటలు కొనసాగింది. ఈ భజన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# త్వరలో ఏపీలో ఊహించని సీన్లు : సోము వీర్రాజు



ఏపీ రాజకీయాల్లో త్వరలో ఎవరూ ఊహించని సీన్లు చోటుచేసుకోబోతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవి సినిమా సీన్లను మించి ఉండబోతున్నాయన్నారు. ఏపీలో ఎవరూ ఊహించని విధంగా పరిణామాలు మారబోతున్నట్లు సోము ప్రకటించారు. దీంతో సోము వీర్రాజు చేసిన హాట్ కామెంట్స్ పై చర్చ జరుగుతోంది.

ఏపీ విషయంలో బీజేపీ అధిష్టానం అత్యంత కీలక నిర్ణయం తీసుకోబోతోందని సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. బీజేపీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలతో అందరూ ఆశ్చర్యపోవడం ఖాయమన్నారు. ఈ రాజకీయ పరిణామాలు ఎలా జరిగియోననే విషయం కూడా ఎవరికీ అర్థం కాదన్నారు. ఏపీలో వైఎస్సార్సీపీని గద్దె దించేది బీజేపీయేనని సోము వీర్రాజు తెలిపారు. ఎవరికీ భయపడని జగన్ ప్రధాని నరేంద్ర మోడీకి మాత్రం భయపడతారని సోము వీర్రాజు మరో బాంబుపేల్చారు.

అంతర్వేదిలో లక్ష్మి నరసింహస్వామి రథం దగ్ధమైతే బీజేపీ ఒత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. వైఎస్సార్సీపీని వణికించిన పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీయేనని వెల్లడించారు. ఏపీలో విగ్రహాలను రథాలను ధ్వంసం చేస్తే బీజేపీయే పోరాటం చేసిందని తెలిపారు. రామతీర్థం నుంచి కపిల తీర్థం వరకు తాము యాత్ర చేస్తామంటేనే జగన్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని సోము వీర్రాజు గుర్తు చేశారు. త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో రాయలసీమ యాత్ర కూడా చేసి ప్రాజెక్టుల పనులు చేపడతామని సోము వీర్రాజు తెలిపారు. నిర్వాసితులు పోలవరంలో కాదని.. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్వాసితులు ఉన్నారని చెప్పారు.

ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుంది ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమేనని సోము వీర్రాజు తెలిపారు. ఈ విషయంలో దమ్మూంటే చర్చకు రావాలని జగన్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. పేదలకు ఉచిత బియ్యం ఇవ్వకుండా సీఎం జగన్ ఆపేశారని తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ రంగంలోకి దిగగానే రెండో కోటా ఇచ్చారని మండిపడ్డారు. కాగా సోము వీర్రాజు తాజా వ్యాఖ్యలపై నెటిజన్లలో చర్చ జరుగుతోంది. తెలంగాణలో జూనియర్ ఎన్టీఆర్ తో అమిత్ షా భేటీ కావడం, ఏపీలోనూ సినిమా సీన్లను మించిన సీన్లు జరుగుతాయని సోము వీర్రాజు హింట్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోందం టున్నారు. బీజేపీ-జనసేన కూటమి తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ కల్యాణ్ ను ప్రకటిస్తారేమోనని చర్చ సాగుతోంది. లేదా ప్రముఖ సినీ నటుడు మాజీ కేంద్ర మంత్రి చిరంజీవిని బీజేపీలోకి ఆహ్వానిస్తారా అనే దానిపై కూడా చర్చ జరుగుతోంది.

## ఈనెల 28న రోటరీ కల్యాణ మండపంలో కంచి పీఠ ప్రతినిధుల సమక్షంలో సమావేశం

**అమలాపురం, (విశాఖ సమాచారమ్):** ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అమలాపురం కూచిమంచి అగ్రహారం రోటరీ కల్యాణ మండపంలో కంచి పీఠ ప్రతినిధుల సమక్షంలో వారి విద్యా సంస్థల విషయమై ఒక సమావేశం నిర్వహించబడును. ఈ సమావేశంలో వారి వివరణ తదుపరి సందేహ నివృత్తి జరుగును.

ఈ సమావేశంలో కేవలం బ్రాహ్మణ విద్యార్థులు తల్లితండ్రులు విచ్చేసి తప్పక సద్వినియోగం చేసుకోమని కోరుచున్నాము. వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, సభ్యులు మరి యే వ్యాపకంలో ఉన్న బ్రాహ్మణులు యావన్మంది అధిక సంఖ్యలో పాల్గొన వలసిందిగా కోరుచున్నాము.

కంచి మహాస్వామి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారికి నమస్కారములు తెలియ చేసుకుంటున్నాము.

# జానపద కళలను కాపాడుకుందాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళలకు ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదని ఏపి రాష్ట్ర భాషా సాంస్కృతిక మండలి ఛైర్మన్ వంగపండు ఉష అన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ జానపద కళలను కాపాడుకునే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇక్కడ పౌర గ్రంథాలయంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా పరులుగా పేరుగాంచిన మాతారికార్డింగ్ సెంటర్ అధినేతలు పల్లి నాగభూషణం, బిన్నాల నరసింహమూర్తులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగపండు ఉష మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం పండించిన పంటలు కోసేటప్పుడు, బిడ్డకు తల్లి అన్నం తినిపించేటప్పుడు ఆలపించే గీతాలే జానపదాలన్నారు. తన తండ్రి వంగపండు ప్రసాదరావు ఎక్కడ ప్రజలకు మేలు చేకూరుతుందంటే అక్కడే జానపదంతో వారికి అండంగా నిలేచేవారన్నారు. ఆ రోజుల్లో కనీసం వాయిద్య పరికరాలు కూడా లేవని కేవలం అగ్గిపెట్టితోనే సంగీతం సమకూర్చుకుని ఆలపించేవారన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు అన్ని విదాల అండగా నిలుస్తుందన్నారు. గత ఏడాది అవార్డులు అందించి ఎంతో మందిలో స్ఫూర్తి నింపిందన్నారు. ఇక రాష్ట్ర శిష్టకరణం వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కంటి మహంతి అనూషాపట్నాయక్ మాట్లాడుతూ జానపద దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా స్నేహాంజలి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి పల్లి నల్లనయ్య, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, పూర్వపు ఏడీసీపీ మహ్మద్ ఖాన్, పలు కళాసంస్థల గౌరవ అధ్యక్షులు కొనతాల రాజు, పణిస్వామి తదితరులంతా పాల్గొని కళాకారుల సేవలను కొనియాడారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తమ సేవలను గుర్తించి సత్కరించడం తమలో మరింత బాధ్యత పెంచేలా చేసిందని సన్మానగ్రహీతలు నాగభూషణం, నరసింహమూర్తిలు అన్నారు. భవిష్యత్తులో కూడా తాము కళాకారులకు అండగా ఉంటామన్నారు. స్నేహాంజలి ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.ఎన్.మూర్తి సారధ్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఇందులో భాగంగానే వంగపండు ఉష తన పాటలతో అలరించగా ప్రముఖ జానపద కళాకారుడు అసిరయ్య తన ఆట, పాటతో కేరింతలు కొట్టించాడు. కార్యక్రమానికి భీశెట్టి వెంకటేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించారు.

# ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ సందర్శించిన జివిఎంసి కార్పొరేటర్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ లో చేపడుతున్న అభివృద్ధి పనులు, వారు అవలంబిస్తున్న పద్ధతులు బాగున్నాయని నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పేర్కొన్నారు. జివిఎంసి కార్పొరేటర్ల బృందం ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నవీన్ జైన్, అదనపు కమిషనర్ సురేంద్ర సింగ్ యాదవ్, జివిఎంసి కార్పొరేటర్ల బృందానికి వారి ప్రాంతీయ పద్ధతులలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆగ్రా కార్పొరేషన్ లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ఆగ్రా చరిత్ర, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, విద్యుత్, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు మొదలైనవి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ తో ఆగ్రా మేయర్, కమిషనర్ కార్పొరేటర్ల బృందానికి వివరించారు. అలాగే జివిఎంసి అవలంబిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు పై డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా జివిఎంసి సహాయక కమిషనర్ టి. నాగేంద్ర కుమార్ ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ బృందానికి జివిఎంసి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ పరస్పరం జ్ఞాపికలను అందించుకున్నారు.

అనంతరం స్పాక్ బ్రెస్సన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆహ్వానం మేరకు డంపింగు యార్డు, కంపోస్ట్ యార్డు తయారీ కేంద్రాన్ని సందర్శంచి వారు చేపడుతున్న ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, ఆగ్రా ఎన్విరాన్మెంటల్ ఇంజినీరు భూషణ్ పంకజ్, సైట్ ఇంజినీరు వివేక్, వినోద్ గుప్తా, అదనపు కమిషనర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొనారు.

# అధికారంతో చేయలేనిది...అరెస్టులతో చేయగలదా...!



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** విద్యారంగ సమస్యలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘ నాయకులను, కార్యకర్తలను అరస్టు చేయడం అమానుషమని, అధికారంతో చేయలేనిది, అరస్టులతో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయగలదా అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్ ప్రభుత్వాని ప్రశ్నించారు. విద్యార్థులు ఎదురుకుంటున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మన్యం జిల్లాలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ తలపెట్టిన బందు కార్యక్రమానికి ప్రభుత్వం పోలీసులను వినియోగించి ఎన్నో నిర్భంధాలను విధించింది. పాలకొండ ఎస్సి పోస్టుమెట్రిక్ హాస్టలో ఉంటున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. రాజశేఖరును బలవంతంగా పోలీసుస్టేషనుకు తరలించారు. జిల్లా సహాయకార్యదర్శి కె. రాజును పార్వతీపురంలోనే వేకువజామున నాలుగు గంటలకే అరస్టు చేశారు. కురుపం, గుమ్మలక్ష్మిపురం హరి, గంగారావును కూడా అదుపులోకి తీసుకున్నారు. పార్వతీపురంలో బందు సందర్బంగా జిల్లా అధ్యక్షులు డి. పండు, ఉపాధ్యక్షులు సిహెచ్. సింహాచలం నాయకత్వనా, సాలూరు నాయకత్వం ర్యాలీ చేపట్టారు. పాలకొండలో బందు కోసం వెళ్లిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను భాస్కర్, సంతోష్, భానుప్రసాదులను అరస్టు చేసి పట్టణ స్టేషన్కు తరలించారు. ఈ సందర్బంగా రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో బందుకు సంపూర్ణంగా సహకరించి, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అరస్తులతో సమస్యలు పరిష్కారం చేయలేవని, విద్యావ్యవస్థ అభివృద్ధిపై ద్రుష్టి సారించాలని డిమాండ్ చేశారు.

# వార్డులో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనే ప్రధాన కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మూడవ జోన్, 23వ వార్డు పరిధిలోని మద్దిలపాలెం, చైతన్య నగర్, కెఆర్ఎం కాలనీలలో సిసి రోడ్లు, సిసి కాలువలు, నీటిపారుదల కాలువల నిర్మాణానికి సుమారు రూ. 80.98 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో ప్రతి వార్డులో మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు మన 23వ వార్డులో వార్డు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు 81 లక్షల రూపాయలతో తొమ్మిది చోట్ల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ప్రతి పని త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహన ఇంజనీర్ శ్రీనివాస్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు సత్య రెడ్డి, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నాయకులకు సురేంద్రజన్మదిన వేడుకల ఆహ్వాన పత్రికలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మూడు రోజుల పాటు రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర పుట్టినరోజు వేడుకలకు హాజరు కావలసిందిగా సురేంద్ర జన్మదిన వేడుకలు కమిటీ తెలుగుదేశం పార్టీ.అతిరథమహారథులకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు.

.ఈ నెల 25వ తేదీనసురేంద్ర జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు జన్మదిన వేడుకల కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు పొలారపు త్రినాధ్,దొడ్డి శ్రీనివాసరావు, బొద్దపు ప్రసాద్,సబ్బవరపు గణేష్, పచ్చికురా రాము, తెలిపారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలకు మాజీ మంత్రివర్యులు విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు , మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జీ పీలా గోవింద సత్యనారాయణ గారు, మాజీ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు లకు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలను అందజేశారు. అంతేకాకుండా వారి జన్మదినం సందర్భంగా మళ్ళ సురేంద్ర యువసేనా, మండల తెలుగు యువత ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పలు సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జెర్రిపోతుల నూకి నాయుడు, పుల్లింగల రమేష్,మళ్ళ సురేంద్ర యువసేనా సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన కంచర్ల అచ్చుతరావు



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** తూర్పు నియోజకవర్గం ,12వ వార్డు టి. ఐ. సి వద్ద గత 20 ఏళ్లుగా తల్లి కొడుకుతో సమీపు ప్రాంతంలో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత రాత్రి తన కుమారుడు 40 సంవత్సరాలు నిద్రలోనే మరణించాడని తనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె అని ఇద్దరు కుమారులు చనిపోయారని 20 సంవత్సరాలు క్రితం నుండి ఆరిలోవలో కూలిపనులు చేస్తూ జీవిస్తున్నామని కొడుకు ఆధారం తో జీవితాన్ని గడుపుతున్నామని కొడుకు చనిపోవడంతో తాను అనాదిగా మిగిలానని వృద్ధాప్య లో అందరూ ఉండి అనాదిగా ఉండవలసిన పరిస్థితి వచ్చిందని కుటుంబ సభ్యులు ఎవరు స్పందించకపోవడంతో కంచర్ల అచ్యుతరావు స్పందించి అంచక్రియల నిమిత్తం తక్షణం ఆర్థిక సహాయం అందించారని అలాగె అంత్యక్రియలు నిర్వహించుటకు సంస్థ సభ్యులు ముందుకు వచ్చారని వారికి భగవంతుడు చల్లని దీవెనలు ఉండాలని అన్నారు.ఉపకార్ సంస్థ ప్రతినిధి పొట్టి అప్పారావు మాట్లాడుతూ ఉపకార సంస్థ సభ్యులు పాల్గొని అంత్యక్రియలు నిర్వహించనున్నామని కార్యక్రమానికి ఖర్చును సంస్థ అధినేత కంచర్ల అచ్యుతరావు ఆర్థిక సహాయం అందజేశారని తెలియజేశారు.

# మాస్టర్ గారిస్కూటర్

ప్రవీణ్ భారతి అనే టీచర్ ఉండేవాడు, ప్రాథమిక పాఠశాల పిల్లలకు బోధించేవాడు, అతని పాఠశాల గ్రామానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉంది. పాఠశాల పరిసర ప్రాంతాలు పూర్తిగా నిర్మానుష్యంగా ఉండేవి. తన గ్రామం నుండి పాఠశాలకు చేరుకోవడానికి రవాణా మార్గాలు చాలా అరుదుగా అందుబాటులో ఉండడంతో, అతను తరచుగా లిఫ్ట్ కోసం అడిగేవాడు. ఇక లిఫ్ట్ దొరకని రోజుల్లో "భగవంతుడు నాకు రెండు కాళ్లు ఇచ్చాడు, అవి ఇంక దేనికి ఉపయోగపడతాయి" అని అనుకుంటూ స్కూల్ కి నడిచి వెళ్ళేవాడు.

ప్రవీణ్ ప్రతిరోజూ లిఫ్ట్ అడగడానికి నిలబడినప్పుడు ఇలా అనుకొనేవాడు, "ప్రభుత్వం ఈ నిర్మానుష్యమైన, నిర్జన ఎడారిలాంటి ప్రదేశంలో పాఠశాల ఎందుకు తెరిచింది, దీనికన్నా నేను గ్రామంలో ఒక కిరాణా దుకాణం తెరుచుకుని ఉంటే బాగుండేది."

రోజువారీ కష్టాల నుండి బయటపడటానికి, ప్రవీణ్ కొద్దికొద్దిగా డబ్బును సేకరించి, చేతక్ కంపెనీ వారి కొత్తగా మెరుస్తున్న స్కూటర్ కొనుకున్నాడు. వాహనం లేకుండా తాను చాలా ఇబ్బందులు పడ్డానని, ఎవరైనా లిఫ్ట్ కోసం అడిగేవారినెవర్నీ తిరస్కరించకూడదని ప్రవీణ్ ఒట్టుపెట్టుకున్నాడు. ఎందుకంటే, ఎవరైనా లిఫ్ట్ నిరాకరించినప్పుడు అది ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో అతనికి తెలుసు. ఇప్పుడు ప్రవీణ్ తన మెరిసే స్కూటర్ పై ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లేవాడు, దారిలో ఎవరో ఒకరు లిఫ్ట్ అడిగి అతనితో వెళ్ళేవారు. తిరిగి వచ్చేటప్పుడు, మరొకరు అతనితో వచ్చేవారు.

ఒక రోజు, ప్రవీణ్ పాఠశాల నుండి తిరిగి వస్తున్నప్పుడు, దారిలో ఒక వ్యక్తి, లిఫ్ట్ చాలా అవసరమన్నట్లుగా చేయి ఊపుతూ కనిపించాడు. అలవాటు ప్రకారం ప్రవీణ్ స్కూటర్ ఆపగా, ఆ వ్యక్తి ఏమీ మాట్లాడకుండా స్కూటర్ వెనుక ఎక్కి కూర్చున్నాడు. కొంచెం ముందుకు వెళ్ళగానే, ఆ వ్యక్తి ఒక కత్తి తీసి ప్రవీణ్ వీపుపై పెట్టి, "మర్యాదగా నీవద్ద ఉన్న డబ్బు, ఈ స్కూటర్ నాకు ఇచ్చేయి" అన్నాడు.

ఈ బెదిరింపు విన్న ప్రవీణ్ చాలా భయపడ్డాడు, వెంటనే స్కూటర్ ని ఆపాడు.

అంత డబ్బు అతని వద్ద లేదు, కానీ అతను ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించే స్కూటర్ ఉంది. స్కూటర్ తాళం ఇస్తూ ప్రవీణ్ "ఒక చిన్న విన్నపం " అని అన్నాడు.

"ఏమిటది ?" ఆ వ్యక్తి కోపంగా బదులిచ్చాడు.

"నువ్వు ఈ స్కూటర్ ని ఎక్కడ నుండి ఎలా దొంగిలించావో ఎవరికీ చెప్పకు, నేను కూడా ఎవరికీ ఫిర్యాదు చేయను, దయచేసి నన్ను నమ్ము" అని ప్రవీణ్ వేడుకున్నాడు.

ఆ వ్యక్తి ఆశ్చర్యంగా, "ఎందుకు?" అని అడిగాడు.

గుండెలో భయం, ముఖంలో విచారంతో ప్రవీణ్ ఇలా అన్నాడు: "ఈ రహదారి పూర్తిగా నిర్జనంగా ఉంటుంది, ఇక్కడ ఎటువంటి రవాణా వ్యవస్థ అందుబాటులో ఉండదు. ఈ రహదారిపై ఇలాంటి ప్రమాదాలు జరగడం ప్రారంభమైతే, ఇచ్చే ఆ కొద్దిమంది కూడా లిఫ్ట్ ఇవ్వడం మానేస్తారు."

ఈ ఉద్వేగభరితమైన మాటలు విన్న ఆ వ్యక్తి హృదయం ద్రవించి పోయింది. ప్రవీణ్ చాలా మంచి మనిషి అని అనుకున్నాడు, కానీ అతను కూడా తనని తాను పోషించుకోవాల్సి ఉంది కనుక, 'సరే' అని స్కూటర్ తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

మరుసటి రోజు ఉదయం వార్తాపత్రిక తీయడానికి ప్రవీణ్ వీధి తలుపు తెరిచిన వెంటనే, స్కూటర్ గుమ్మం ముందు ఆపి ఉండడం చూసాడు! అతని ఆనందానికి అవధులు లేవు. తన బిడ్డను చూసినట్లుగా స్కూటర్ దగ్గరకు పరిగెత్తుకుంటూ వెళ్లి, ప్రేమగా చెయ్యి వేసి, మెల్లగా నిమరడం మొదలుపెట్టాడు. స్కూటర్ కి అతికించిఉన్న కాగితం చూశాడు.

దాని మీద ఇలా వ్రాసి ఉంది.

"మసాబ్ (మాస్టర్ /టీచర్), నీ మాటలు విని నా హృదయం ద్రవించిపోయిందని అనుకోవద్దు.

నిన్న పాత ఇనపకొట్టు వ్యాపారికి నీ స్కూటర్ అమ్ముదామనుకుని తీసుకెళ్లాను. స్కూటర్ చూడగానే, నేను ఒక్క మాట కూడా మాట్లాడకముందే, "ఏయ్ ఇది బిమసాబ్‌బి స్కూటర్ కదా!" అని అన్నాడు.

నన్ను నేను రక్షించుకునే ప్రయత్నంలో, అతనితో: "అవును! బిమసాబ్‌బి నన్ను ఒక పని మీద మార్కెట్ కి పంపాడు", అని చెప్పాను.

కానీ ఆ వ్యక్తికి నా మీద అనుమానం వచ్చిందేమో అనిపించింది.

అక్కడి నుంచి తప్పించుకుని ఓ మిఠాయి దుకాణానికి వెళ్లాను. నాకు చాలా ఆకలిగా వేయడంవలన ఏదైనా తిందామని అనుకున్నాను.

మిఠాయి వ్యాపారి కళ్ళు స్కూటర్ మీద పడగానే, అతను వెంటనే అన్నాడు: "ఏయ్ ఇది బిమసాబ్‌బి స్కూటర్ కదా!" అన్నాడు.

ఇది విని, నేను భయాందోళనకు గురయ్యి, "అవును, నేను అతని కోసమే ఈ వస్తువులను కొందామని వచ్చాను, అతని ఇంటికి అతిథులు వచ్చారు" అని, ఎలాగోలా అక్కడి నుంచి కూడా తప్పించుకున్నాను.

అప్పుడు ఈఊరి నుంచి వెళ్లి వేరే చోట అమ్మేద్దామా అనుకున్నాను.

ఊరి కూడలి వద్ద ఒక పోలీసు నన్ను పట్టుకుని ఆపి, కోపంగా "ఎక్కడికి వెళు _న్నావు? మసాబ్ స్కూటర్ నీ దగ్గరకు ఎలా వచ్చింది?" అని అడగడం ప్రారంభించాడు.

ఏదో సాకు చెప్పి, ఎలాగోలా అతడిని కూడా తప్పించుకుని అక్కడి నుంచి పారిపోయాను.

పరుగెత్తి పరిగెత్తి నేను అలసిపోయాను!

మసాబ్, ఇది మీ స్కూటరా లేక అమితాబ్ బచ్చనా? దీనిని అందరూ గుర్తుపడుతున్నారు. నేను మీ వస్తువును తిరిగి మీకు అప్పగిస్తున్నాను. దాన్ని అమ్మే శక్తి, ధైర్యం రెండూ నాకు లేవు. మీకు కలిగిన ఇబ్బందికి నన్ను క్షమించండి. ఆ ఇబ్బందికి ప్రతిఫలంగా స్కూటర్ ట్యాంక్ ను పెట్రోల్ తో నింపి ఇస్తున్నాను."

ఈ ఉత్తరం చదివిన ప్రవీణ్ చిరునవ్వు నవ్వి, "చేసిన మంచి పని ఎప్పుడూ తిరిగి వస్తుంది" అను కున్నాడు.

సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు

# జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ల తో మంగళవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్, గ్రామసచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ (రూరల్), నాడు - నేడు పనులు , ఏఎంసియూ, బిఎంసి యూల నిర్మాణం, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ బిల్డింగ్స్, 90 రోజుల్లో ఇంటి పట్టాల పంపిణీ, ఏపి టిడ్కో ఇళ్లు , జగనన్న భూహక్కు మరియు భూరక్ష(సర్వే), జాతీయ రహదారులు, స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వము తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జివియంసి కమిషనర్ లక్ష్మీషా, డియమ్ & హెచ్ఓ, డిఇఓ, పిడి హౌసింగ్, ఎడి సర్వే వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిట్టివలస గ్రామ ప్రజల మనోభావాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, చిట్టివలస రెవెన్యూ డివిజన్ గ్రామం. కొన్ని వందల సంత్సరాలు క్రితం, డచ్ వారు మన భారతదేశానికి వ్యాపార రీత్యా రాకతో, ఇక్కడ నీలిమందు పరిశ్రమను స్థాపించి, అనంతరం బ్రిటీష్ వారి పరిపాలన కాలంలో జూట్ పరిశ్రమగా అభివృద్ధి చేసి, సుమారు ఒక శతాబ్ద కాలం పైబడి నడిపియున్నది. ఆ రోజుల్లో చిట్టివలస జూట్ మిల్ లో ఉద్యోగం సంపాదిస్తే, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన అనుభూతి ఉండేది. విశాఖపట్నం జిల్లాలోని మొట్ట మొదట పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందింది. సుమారు 6,000 మంది పైబడిన వారికి ఉపాధి కల్పించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోనే అతిపెద్ద ప్రైవేట్ యాజమాన్య సంస్థ గా గుర్తింపు పొందింది. ఇక్కడ జూట్ కార్మిక పోరాటాలు చేసి సంపాదించుకున్న హక్కులే, రాష్ట్రములోని జూట్ మిల్స్ కు ఆదర్శం. అలనాడు బ్రిటీష్ వారిని ఎదిరించి స్వాతంత్ర్య సమర పోరాటాలు డిల్లి వరకు తీసుకెళ్ళింది. స్వాతంత్ర్య పోరాట సమర పర్యటనలో భాగంగా గాంధీ విశాఖపట్నం వచ్చినప్పుడు, చిట్టివలస గ్రామ పెద్దలు ఆహ్వానానికి గుర్తుగా, తన మొలనున్న గడియారాన్ని బహూకరించినది.

అది ఇప్పటికీ వారి వంశీయులు వద్ద ఉంది.

చిట్టివలస గ్రామ ప్రాముఖ్యతతో అలనాడే పలు ప్రభుత్వ సంస్థలు.

(1) చిట్టివలస సబ్ పోస్ట్ ఆఫీస్ - 531 162 (ఈ పోస్ట్ ఆఫీస్ క్రింద సుమారు 21 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులతో, విశాఖపట్నం జిల్లాలోనే పెద్ద సబ్ పోస్ట్ ఆఫీస్ చిట్టివలస. తగరపువలస లకు పోస్ట్ ఆఫీస్ లేదు, చిట్టివలస పోస్ట్ ఆఫీస్ పరిధి లోనే సేవలు అందుతున్నాయి)

(2) చిట్టివలస ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్

(3) ఈఎస్ఐ డిస్పెన్సరీ (4) ఈఎస్ఐ లోకల్ ఆఫీస్

(5) ఎస్‌బిఐ చిట్టివలస బ్రాంచ్, శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంక్ శాఖ

(6) చిట్టివలస అగ్నిమాపక కేంద్రం

(7) పోలీస్ ఔట్ పోస్ట్ (8) గ్రంధాలయం

(9) 3 హై స్కూల్స్ (10) బాలికల వసతి గృహం (11) 4 ఎలిమెంటరీ స్కూల్స్

(12) అప్పర్ ప్రైమరీ ఎయిడెడ్ స్కూల్. . మొదలుగునవి ఏర్పడినడుపుబడుచున్నవి

అలాగే పలు ప్రైవేట్ సంస్థలు అనగా సినిమా థియేటర్స్ (సప్తగిరి, గణేష్) - మరియు నిర్మల టూరింగ్ టాకీస్ గా ప్రాంభమై శ్రీ వెంకటేశ్వర టాకీస్ గా ఇది నేడు శిథిలం, ఈ స్థలంలో నేడు బాలాజీ కాంప్లెక్స్ గా శ్రీ కృష్ణ కాలేజ్ లు నడుపబడుచున్నవి, శ్రీ నటరాజ థియేటర్ గా ప్రారంభమై,

నేడు ఆ స్థానంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ మండపం గా నడుపబడుచున్నది.

భీమునిపట్నం నియోజక వర్గంలోనే మొట్ట మొదట సినిమా హాల్స్ ప్రారంభం, ఫంక్షన్ హాల్స్, సా మిల్స్, ఫ్లోర్ మిల్స్, డ్రైవింగ్ స్కూల్, శ్రీ గురురాజ సంగీత శిక్షణ ఆలయం చిట్టివలసలో ప్రభుత్వ గుర్తింపు ప్రైవేట్ యాజమాన్య సంస్థలు-

శ్రీ రామకృష్ణ విద్యాలయం, శ్రీ వాణీ విద్యానికేతన్, శారద పబ్లిక్ స్కూల్, శ్రీ కృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాలలు, లక్ష్మీ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్, శ్రీ బాసర టీచర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (డైట్) మరియు పలు కమ్యూనల్, యువజన సేవా సంఘాలు, పలు కార్మిక సంఘాలు, క్రీడా సంఘాలు ఏర్పడి నడుపుబడుచున్నవి. దైవ ప్రార్థనామందిరాలు, గ్రామ దేవతల గుడిలు ఉన్నాయి. క్రీడా రంగంలో జాతీయ స్థాయిలో రెండు సార్లు కబడ్డీ ఇన్విటేషనల్ టోర్నమెంట్స్, రాష్ట్ర స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్, జిల్లా మరియు ఉత్తరాంధ్ర స్థాయిలలో పలుమార్లు ఫుట్ బాల్ టోర్నమెంట్స్, మండల స్థాయిలో పలుమార్లు క్రికెట్ టోర్నమెంట్స్, 5 సార్లు మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగు పోటీలు నిర్వహించి భీమునిపట్నం నియోజక వర్గంలోనే క్రీడా గ్రామంగా గుర్తింపు.

కీ.శే. కాటన్ శామ్యూల్ (ఫుట్ బాల్ లో భారతదేశం తరుపున ఆడిన సభ్యుడు).

కీ.శే. వొబ్బిలి రెడ్డి పేరునాయుడు. (ఫుట్ బాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ఆడిన సభ్యుడు). మరియు ఆంగ్లేయు దొరలు, ఇక్కడ చిట్టివలస ఫుట్ బాల్ క్రీడాకారులును కలకత్తా తీసుకొనివెళ్లి ఫ్రెండ్లీ మ్యాచ్ లు ఆడించు కోనేవారు. (జిల్లా/రాష్ట్ర స్థాయిలలో చిట్టివలస ఫుట్ బాల్ టీం అంటే ఎంతో పేరొందింది).

త్రినాథ్ రెడ్డి (ప్రో కబాడ్డీ తెలుగు టైటాన్ జట్టుకి ఒక సీజన్లో మేనేజర్ గా) విద్యా, సాంస్కృతిక సాంఘిక, ఆధ్యాత్మిక జిల్లా స్థాయిలో పలుమార్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, ప్రముఖ సినీనటి మంజుభార్గవి నృత్య కళా ప్రదర్శన. ప్రముఖ సాంఘిక నాటకం "రక్త కన్నీరు" సినీ నటులు నాగభూషణంచే రెండు సార్లు ప్రదర్శించబడినది. ప్రముఖ భారతదేశ సర్కస్ కంపెనీలు, ది గ్రేట్ రేమాండ్, కమలాలైన్ లు ప్రదర్శనలు ఇచ్చిరి. టి. టి.డి. ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ ఉత్సవములు. అమ్మాభగవాన్ సంఘం ఆధ్వర్యంలో సామూహిక పెళ్ళిళ్ళు నిర్వహణ.

కీ.శే. తోలేటి మాస్టార్ (ఒక కవిగా) దామోధుల వెంకటరావు, (అమృత స్పోకెన్ ఇంగ్లీషు పుస్తక రచయిత గా)

రాజకీయ రంగంలో కీ.శే. జే.కే. వల్లభరావు, (రాజ్య సభ్యులుగా) కీ.శే. సబ్బం హరి (విశాఖపట్నం మేయర్ గా, అనకాపల్లి లోక్ సభ సభ్యులుగా) కే. ఏ. పాల్ (ప్రజాశాంతి ప్రాంతీయ రాజకీయ పార్టీ స్థాపకులుగా) కీ.శే. వి.వి. గిరి (మాజీ రాష్ట్రతి), కీ.శే. పుచ్చలపల్లి సుందరయ్య కీ.శే. కరుణాకర సుబ్బారావు (ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు) జూట్ కార్మిక సంఘాలకు అధ్యక్షత వహించారు. భారత దేశంలోనే మొట్టమొదట జూట్ కార్మిక సంఘం ప్రారంభం భీమునిపట్నం మునిసిపాలిటీ లో చిట్టివలస ప్రాధాన్యత భీమునిపట్నం మునిసిపాలిటీ లో గల 28 వార్డుల్లో సుమారు 10 వార్డుల ప్రాధాన్యత. కీ.శే. శ్రీమతి ఇందిరాగాంధీ (ప్రధానమంత్రి) కీ.శే. ఎన్.టి. రామారావు (ముఖ్యమంత్రి), కీ.శే. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (ముఖ్యమంత్రి), ఎన్. చంద్రబాబు నాయుడు (మాజీ ముఖ్యమంత్రి) మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు చిట్టివలస వేదికై రాజకీయ ప్రసంగాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

1974 వ వరకూ, విశాఖపట్నం జిల్లా లోనే చిట్టివలస ఒక పెద్ద మేజర్ గ్రామ పంచాయతీ గా ఉండేది, భీమునిపట్నం మునిసిపాలిటీ అభివృద్ధి రీత్యా, మొదట సంగివలస, తగరపువలస మైనర్ గ్రామ పంచాయతీలను కలుపు కోడమైనది. అయిననూ మునిసిపాలిటీ అభివృధికి ఆదాయ వనరులు చాలక పోవటంతో, అప్పుడు చిట్టివలస మేజర్ గ్రామ పంచాయతీని 1974 వ సంవత్సరంలో సింహభాగం నిధులతో భీమునిపట్నం మునిసిపాలిటీ లో కలుపుకోవడమైనది. తరువాత నుండి సుమారు ఈ 45 సంవత్సరాల కాలంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చిట్టివలస పేరుతో, చిట్టివలస గ్రామ ప్రాంతాలలో జరగకపోవడం . . .

ప్రతీ అభివృద్ధి కార్యక్రమాలు, ఒక్క తగరపువలస గ్రామ ప్రాంతాల్లో నే జరగడంతో, భౌగోళికంగా చిట్టివలస గా యున్ననూ భౌతికంగా తగరపువలస గా గుర్తించడంతో, ఇంత చరిత్ర, ప్రాముఖ్యత, ప్రాధాన్యతలు గల మా చిట్టివలస ఊరు పేరు కనుమగైన పరిస్థితులు ఏర్పడినవి.

చిట్టివలసను, భీమునిపట్నం మునిసిపాలిటీలో విలీనం కాక ఉండకపోతే, చిట్టివలస కూడా మేజర్ పంచాయతీ స్థాయి నుండి ఒక మునిసిపాలిటీ స్థాయికి చేరుకొందునేమో! (తోటి మేజర్ గ్రామ పంచాయితీ లైన నర్సీపట్నం, యలమంచిలి లలాగ).భీమునిపట్నం అభివృద్ధి లో భాగమైన చిట్టివలస, నేడు కనుమరుగు.

భీమునిపట్నం లో విలీనమవ్వడమే, చిట్టివలస చేసుకున్నా పాపమా?

ఇప్పటికీ భీమునిపట్నం జోన్ నుండి ఎక్కువ అసెస్మెంట్స్ చిట్టివలస నుండి ఉన్నట్లు గురుతు.

ఈ మధ్య, గత కొంత కాలంగా చిట్టివలస గ్రామ సర్వే నంబర్ల ప్రాంతాలలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాల శిలాఫకాలపై, ప్రభుత్వ కార్యాలయాలు/సంస్థలపై చిట్టివలసకు బదులు తగరపువలస గా డిస్ప్లే చేయడం

ఎంతవరకు సబబు? చిట్టివలస గ్రామ సర్వే నంబర్ల లలో, అభివృద్ధి జరుగుచున్న "రైతు బజార్" ను కూడా తగరపువలస పేరు పడతారెమో ? (ఈ మధ్య కాల కొన్ని పేపర్ లలో తగరపువలస గానే చదువుచున్నాము)

అభివృద్ధి కార్యక్రమ స్థల ప్రాంతం, ఏ గ్రామ సర్వే నంబర్ లో ఉంది, అని అధికారులు అస్సలు చూడటం లేదు.

అన్ని గ్రామాలకు వి. ఆర్. ఓ. ఉన్నట్లు గానే, మా గ్రామానికి ఒక వి. ఆర్. ఓ. ఉన్నారు.

చివరకు, ఆధార్ కార్డ్ ల నివాస ప్రాంతాల చిరునామాలలో, రెవెన్యూ డివిజన్ చిట్టివలస పేరు తీసి తగరపువలస పేరుతో జారీ చేయుటతో, విద్యార్థులు (నివాస సర్టిఫికెట్ జారీలో) పెన్షనర్స్, విదేశియానీయలకు (పాసు స్పోర్ట్ జారీలో) ఇబ్బందులు పడుచూ, మరలా మార్పు కోసం ఆఫీస్ ల చుట్టూ తిరగవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఒక్కొక్కసారి నివాస ప్రాంతం తో పాటు రెవెన్యూ డివిజన్ అయిన చిట్టివలస ఊరు పేరు ముద్రింపబడుట లేదు.

చిట్టివలస నివాసిత భూములు/స్థలాలు అమ్మకాలు జరుగుతున్నప్పుడు, చిరునామాల్లో తగరపువలస గా సబ్ రిజిస్ట్రీ ఆఫీసు లో నమోదవుతున్నాయి.

చిట్టివలస గ్రామ ప్రాంతాలలో పోటీ పరీక్షల కేంద్రంగా - ఎ. పి. పి.ఎస్. సి. నిర్వహించు గ్రూప్-4, సచివాలయం సెక్రెటరీ పోటీ పరీక్షల ఉద్యోగాలకు, %ఇ.జు%. ప్రవేశ పరీక్షలకు వ్రాయు అభ్యర్థులుకు, చిట్టివలస తెలియక, హాజరుకాలేక ఎంతో మంది భవిష్యను పోగొట్టుకొన్న సందర్భాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం లలో, చిట్టివలస బస్సుల కొరకు ఎదురు చూసి కాలాన్ని వృధా చేసుకొని, మోసానికి గురైన సంఘటనలు కలవు (ఇప్పటికీ మా పెద్దలకు, బంధు మిత్రులకు చిట్టివలస గానే తెలుసు) ఈ మార్గంలో ఆర్టీసీ ప్రారంభించక పూర్వం, ప్రైవేట్ బస్ ఆపరేటర్స్ చిట్టివలస పేరునే నడుపబడియుండెను.

# అక్రమ నిర్భంధాలు ఆపాలి





**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** అక్రమ నిర్భంధాలు ఆపాలని విద్యారంగాన్ని కాపాడాలని మంగళవారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారు. తలపెట్టిన రాష్ట్ర విద్యా సంస్థల బంద్ లో భాగంగా కొమరాడ జడ్పీ హైస్కూలులో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు సీఐటీయూ నాయకులను ముందస్తు అరెస్టు చేసి కొమరాడ పోలీస్ స్టేషన్కు తరలించారు. కొమరాడ జెడ్పీ హైస్కూల్ వద్ద నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ను జయప్రదం చేయాలని కోరుతూ అక్కడ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు పురుషోత్తం లక్ష్మీనారాయణ అకాష్ సతీసు మద్దతుగా వెళ్లిన సీఐటీయూ నాయకులు కొల్లి సాంబమూర్తి ని ముందస్తుగా అక్రమంగా కొమరాడ పోలీస్ సిబ్బంది జెడ్పీ స్కూల్ నుండి కొమరాడ పోలీస్టేషన్కు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు పురుషోత్తం సీఐటీయూ నాయకులు కొల్లి సాంబమూర్తి భవన కార్మికుల సంఘం నాయకులు గౌరినాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై మంగళవారం ఆగస్టు 23న ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరుగు రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బందును జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులను వారికి మద్దతుగా సిఐటియు నాయకులు బంద్ లో పాల్గొన్న సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని ఇలాంటి సందర్భంలో ప్రతిపక్షంలో ఉండేటప్పుడు పాదయాత్రలో విద్యకు సంబంధించి అనేక వాగ్దానాలు చేయడం జరిగిందని అయితే ఈరోజు ఏదైతే చెప్పారో ఆ వాగ్దానాలన్నీ కూడా పరిష్కరించే దిశగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం లేదని కావున జగన్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో పూర్తిస్థాయిలో విఫలం చెందింది. కొమరాడ మండలంలో ఆంధ్రప్రదేశ్ బాలుర గురుకుల పాఠశాల కు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు అల్లువాడ, కొమరాడ లో ఉన్న వాటికి నేటికీ పూర్తిస్థాయిలో రహదారి సౌకర్యం లేకపోవడం చాలా అన్యాయముఅలాగే జిల్లాలో గల అన్ని ఆశ్రమ పాఠశాలలకు సొంత భవనాలు, అదనపు భవనాలు, నిర్మించాలని అలాగే త్రాగునీటి సదుపాయం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని 3 .4 .5 తరగతులను హైస్కూల్లో విలీనాన్ని ఆపాలని, జీవోలు84, 85, 117, 128రద్దు చేయాలని,జిల్లాలో గల అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని,విద్య దీవెన, వసతి దీవెన పథకాలు సకాలంలో అందరికీ అందించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,పాఠ్య,నోటుపుస్తకాలు,విద్యకానుక,యూనిఫారాలు పూర్తిస్థాయిలో అందించాలని, జీవో నెం 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలని,పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని,విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి, అలాగే 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం ఉచిత ట్యాబ్లను అందించాల తదితర సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ చేస్తున్న విద్యారంగ సమస్యల వెంటనే పరిష్కారం చేయాలని, లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటీ ఇవ్వాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్య రంగంలో విశేష సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కే.ఎస్వీ.కుమార్ డిమాండ్ చేశారు. ఈ రోజు కంచరపాలెం బియెన్నర్ ఆఫీస్ లో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ సమయంలో ఆశాలు తమ ప్రాణాలు సహితం లెక్కచేకుండా పనిచేసా రాన్నరు. అటువంటి వారిపై నేడు వేధింపులు,పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. ఉద్యోగ భద్రత లేదన్నారు.ప్రభుత్వం తరుపున ఏవిధమైన కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు. మార్కెట్ లో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వాటి కనుగుణంగా కనీస వేతనం పెరగడం లేదన్నారు. ఆశా లందరికీ కనీస వేతనం నెలకు 26,000/- చెల్లించాలని, పి.ఎఫ్,ఈఎస్ఐ చెల్లించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.వీటి సాధన కోసం ఆశాలందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. ఆశా ల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

సెప్టెంబర్ 20 వ తేదీన కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కొరకు జరిగే కలెక్టర్ ఆఫీస్ ధర్నాలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌ.అధ్యక్షులు పి.మని,ఎస్ పద్మ,మేరీ, సీత, మరియు పెద్ద సంఖ్య లో కార్మికులు పాల్గొన్నారు..

# స్వచ్ఛ గ్రామాలే అందరి సంకల్పం కావాలి



**పార్వతీపురం, మన్యం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నదే అందరి సంకల్పం కావాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ (పిఆర్, అర్ డి) ప్రత్యేక కమీషనర్ డా. శాంతి ప్రియ పాండే పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక గిరి మిత్ర భవన్ లో డివిజనల్ పంచాయితి అధికారులు, ఎంపీడీఓ లు, ఈ ఓ పిఆర్ డి, పంచాయితీ కార్యదర్శిలు, ఎమ్ అర్ సి లతో సిరా( సర్వైలియన్స్, ఇన్ఫర్మేషన్, రెస్పాన్స్, ఎనాలిసిస్), ప్లాస్టిక్ వ్యర్థం, చెత్తా చెదారం వేసే స్పాట్, లెగసీ డంపింగ్, సామూహిక మరుగుదొడ్లు నిర్వహణ అంశాల పై జిల్లా స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయం అన్నారు. గ్రామాల్లో తరతరాలుగా చెత్త డంపింగ్ చేసే అలవాటు, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం జరుగుతుందని, ప్రజల్లో అవగాహన కల్పించి పారిశుధ్యం మెరు గుకు చర్యలు చేపట్టాలని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమం పక్కగా జరగాలని, పంచాయితీ కార్యదర్శులు, ఈఓపిఆర్డిలు, డివిజనల్ పంచాయితీ అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఎంపీడీఓ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిద్దడంలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. పారిశుధ్యం నిర్వ హణ పనులను ఉన్నత స్థాయి నుంచి పర్యవేక్షించేందుకు పంచాయితి కార్యదర్శి లకు బాడీ కెమెరా లు ఏర్పాటు చేసి వీడియో కాల్ , ఫొటోస్ ద్వారా ఇంటి పరిసరాలు,పారిశుధ్య పనులు ఎంత మేర నిర్వహించింది పరిశీలించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. ఇంటింటికీ క్లాప్ మిత్ర(గ్రీన్ అంబాసిడర్) చెత్త సేకరణ చేస్తున్నదీ లేనిది ప్రజల మొబైల్ సందేశం ద్వారా తెలుసుకుంటామన్నారు. గ్రామ పంచాయితీ ల్లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు వినియోగంలో ఉండాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ పక్కగా నిర్వహించాలని ఆదేశించారు. పాగింగ్ , ఇన్సినిరైటర్స్ యంత్రాలు వినియోగంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్య మెరుగుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈ ఈ ఓ.ప్రభాకర రావు, జిల్లా మలేరియా అధికారి కె.పైడి రాజు, విజయనగరం డి.ఎఫ్.ఓ ఎస్. వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు.

ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి వెలిగించి ఆంధ్ర కేసరి పటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఏర్పాటయిన తర్వాత మొదటి సారిగా ప్రకాశం జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన చేసిన ప్రజా సేవలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ప్రజలకు మేలు కలిగించే పనులు చేయాలన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సైమన్ కమిషన్ కు ఎదురెళ్లి తుపాకీ గుండ్లకు గుండెను చూపించిన ఆయన ధైర్యసాహ సాలకు మెచ్చి ఆయనకు ఆంధ్రకేసరి బిరుదు ఇచ్చారని చెప్పారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాకుండా ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని చెప్పారు. న్యాయవాదిగా పత్రికా సంపాదకునిగా రాజకీయ నాయకుడిగా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని చెప్పారు. జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ టంగుటూరి ప్రకాశం జీవితాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులు సూపరింటెండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరి టంగుటూరి కి ఘన నివాళులర్పించిన నగర మేయర్, జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజలలో చిరస్మరణీయంగా ఎప్పటికీ నిలిచి ఉంటారని, వారి సేవలు మరవారానివని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వారిరువురు జివిఎంసి ప్రధాన కార్యాలయం జైల్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్మరణీయంగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేశారని తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించారని తెలిపారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కెదురుగా గుండెను చూపి ఆంధ్రకేసరి అని పేరు పొందారన్నారు. అనంతరం మహోన్నతమైన వ్యక్తిని మనం ఎప్పుడు గుర్తించుకోవాలని, ఆయన పాలనా దక్షత మనకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

అనంతరం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విశాఖ నగర పాలక సంస్థ ప్రథమ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి 31వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ వి రమణీ, ఎస్ ఎస్ వర్మ, వై శ్రీనివాసరావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ , కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో అవినీతికి పాల్పడిన వారి నుండి 3 కోట్లు రికవరీ చేయాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాకేంద్ర సహకార బ్యాంకులో బ్యాంకులో అవినీతికి పాల్పడిన అధికారులను ప్రాసిక్యూట్ చేసి వాళ్ల నుండి డబ్బు రికవరీ చేయాలని విచారణ అధికారి స్వచ్ఛమైన రిపోర్టు ఇచ్చి ఉన్నారని వారిని విధుల నుంచి తప్పిస్తే తప్ప ఎటువంటి చర్యలకు పాలకవర్గం ముందుకు వెళ్ళలేరని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడువిల్లూరి పైడారావు అన్నారు

విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో ఉన్న పిఎసిఎస్ అధ్యక్షులు అందరూ దీనిపై ముందుకు రావాలని బ్యాంకుకు నష్టం కలిగించిన వారి పై చర్యలు తీసుకొని

మూడు కోట్లను రూపాయలను వసూలు చేయించేలా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పై ఒత్తిడి తీసుకురావాలనిపైడారావు పిఎసిఎస్ అధ్యక్షులను కోరారు

సెక్షన్ 51 ఎంక్వయిరీ ప్రకారము ఒకసారి ఎంక్వయిరీ రిపోర్టు విడుదలైన తర్వాత ప్రభుత్వానికి ఇందులో ఎటువంటి జోక్య ఉండదని ప్రభుత్వంలోని అధికారులు స్టే లిచ్చారు అని చెప్తున్నా అవి చెల్లుబాటులోకి రావని చట్టాలు చెబుతున్నాయని ప్రాసిక్యూటివ్ చెయ్యాలి అన్న వారిపై హైకోర్టు మాత్రమే స్టే ఇవ్వాలని క్రిమినల్ చర్యలకు స్టే ఇచ్చే అధికారం ప్రభుత్వ అధికారులకు లేదని పైడారావుఅన్నారు

దీనిపై కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గం వారు నిపుణుల సలహా తీసుకొని బ్యాంకుకు నష్టం కలిగిన వారిపై చర్యలు తీసుకుని మూడు కోట్ల రూపాయలను రికవరీచేయాలని పైడారావు కోరారు.








VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.